స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 205 • * హైదరాబాద్ బుధవారం 8-8-1962 * • 4 పేజీలు 7 నయాపైసలు

చిన్నబిడ్డల ప్రవేశములు

కిండర్ గార్టెన్, నర్సరి మరియు ఇతర ప్రాథమిక తరగతులకు
(ఇంగ్లీషు మాధ్యము, మరియు తెలుగు, హిందీ, భాషలతో సహా)

చేర్చుకొనుటకు ఆఫీసు వేళలు { ఉదయము 9- 12 వరకు, సాయంత్రము 4-8 వరకు

బిడ్డలు, గారాబముతోను, సాధ్యమైనంత స్వాతంత్ర్యము నిచ్చి వరామర్శించబడి, వారు మంచి గుణములు, శీలము, మర్యాద, సంస్కారము అలవర్చుకొనునట్లు విద్యగంపి, సత్పౌరులను జేయుటయే మా ఆశయము.

ప్రవేశములకు ఇంకా అవకాశమున్నది.

థేఖర్ కమిషన్ సిఫార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 7: షెడ్యూల్డు ప్రాంతాలు మరియు తెగల గూర్చి థేఖర్ కమిషన్ చేసిన సిఫారసుల అమలుపరచుటకు ప్రభుత్వం నిర్ణయించిందని హోంమంత్రి లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ప్రకటించారు. రాజ్యసభలో థేఖర్ కమిషన్ రిపోర్టుపై చర్చను ప్రారంభిస్తూ హోంమంత్రి శ్రీ శాస్త్రి మాటాడుతూ అయిదు సంవత్సరాలలో షెడ్యూల్డుతెగల జీవనస్థాయిని పెంపొందించడంలో తగు అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ రిపోర్టుపై పార్లమెంటు అభిప్రాయాలు గ్రహించిన మీదట ప్రభుత్వం దీనిని అమలుపరుస్తుందని చెప్పారు.

కార్మిక శాంతి పరిపోషణకు ప్రభుత్వ పూనిక

ప్రత్యక్ష చర్యకు దిగేముందు కార్మిక మంత్రికి తెలుపుకోవాలి

కార్మిక సంఘాలకు ప్రభుత్వ అపీల్

హైదరాబాదు, ఆగస్టు 7

కార్మిక సంఘాలు సమ్మెలాంటి ప్రత్యక్ష చర్యలకు దిగేముందు రాష్ట్ర కార్మిక మంత్రికి నివేదించుకొన్న తత్క్షణచర్యలు తీసుకోబడి ఆయావివాదాల పరిష్కారానికి కృషిజరుగుతుందని నేడు రాష్ట్రప్రభుత్వం వివరించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక సంఘాలకు చేసిన ఒక అపీల్‌లో పై అంశాన్ని వివరించింది. సమ్మెలు లాకౌట్లవల్ల జరిగే పని నష్టం ఉత్పత్తి నష్టాన్ని పూర్తిగా కాకున్నా చాలవరకు నివారింప వచ్చునని అందువల్ల కార్మిక సంఘాలు తమ డిమాండ్ల సాధనకు ప్రత్యక్షచర్యకు దిగేముందు రాష్ట్ర కార్మికమంత్రికి లేబర్ కమిషనర్‌కు చెప్పి గ్రాం ద్వారా నయినా తెలుపుకున్న చాలని ఆ వివాదాల పరిష్కారానికి ఉన్న తత్ఫలాయిలో పరిస్థితిగా కృషి జరుగుతుందని ఈ విధంగా పారిశ్రామిక శాంతి సాధింపబడగలదని ప్రభుత్వం తెలిపింది.

సమ్మెలు లాకౌట్లవల్ల పని నష్టం కలుగరాదని వీనిని నివారించవలసిన మూడవ ప్రధాన శాంతము లోగా తగ్గించాలని ప్రభుత్వసంకల్పం. కార్మిక సంఘాలు తమ ఇబ్బందులు సకాలములో పరిష్కరింప బడనందువల్ల ప్రత్యక్షచర్యకు పూనుకోవలసి వస్తున్నదని చెప్పడంకద్దు. పరిశ్రమలు కలుగకుండా ఉండటానికై తొలుత వివాదాల పరిష్కారానికిగల అన్ని అవకాశాలు అని పరీక్షించి చూడాలి. తుదిచర్యగా సమ్మెకు దిగేముందు కార్మికమంత్రికి వ్యవహారాన్ని నివేదించడంతగును. కార్మికమంత్రికిగాని లేబర్ కమిషనర్‌కుగాని తాము ప్రత్యక్షచర్యకు ఉపక్రమించేముందు తెలుపుకున్న చాలును.

శ్రీమతి జాన్ మత్తాయ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఆగస్టు 12 వ తేదీనుండి కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు చైర్మన్‌గా శ్రీమతి జాన్ మత్తాయ్ నియమింపబడినారు. శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ స్థానే వీరి నియామకం జరిగింది. ఈ బోర్డు ఢిల్లీలో ఆగస్టు 9, 10 తేదీలలో సమావేశమౌతుంది.

బొంబాయి రేవు ఆధునికీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ప్రపంచ బ్యాంకుకు అనుబంధసంస్థ అగు అంతర్జాతీయ అభివృద్ధి సంఘం బొంబాయి రేవు ఆధునికీకరణకు 8.57 కోట్ల అప్పును ఇవ్వడానికి అంగీకరించినదని వైమానికమంత్రి బహదుర్ నేడులోకసభలో సుశోభ్ హంచాకు తెలిపారు.

గోవా డెమాక్రాటిక్ పార్టీ

పాంజిమ్, ఆగస్టు 7

కాంగ్రెస్ లో విలీనమవడానికి గోవా డెమాక్రాటిక్ పార్టీ నిర్ణయించింది.

ముఖ్యమంత్రి డా. ఎస్. సంజీవ రెడ్డి ఆగస్టు 9, 10వ తేదీలలో చిత్తూరు ప్రాంతంలో పర్యటించి ఆగస్టు 11 వ తేదీన మద్రాసు చేరుకుంటారు.

శాసనమండలి సమావేశం ముగింపు

ప్రతిపక్షాలవారు ఎవ్వరూ లేకుండా భూమిశిస్తు బిల్లు ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 7

శాసన మండలిలో ప్రతిపక్షాల స్థానాలన్నీ ఖాళీగా ఉండగా అదనపు భూమిశిస్తు బిల్లు ఆమోదింపబడిన అనంతరం కాలనిర్ణయం లేకుండా నేడు శాసనమండలి సమావేశం వాయిదా పడింది.

స్వతంత్రపార్టీ సభ్యులు చర్చలకు హాజరుకానేలేదు, కమ్యూనిస్టులు బిల్లు ప్రథమ, ద్వితీయ పరిశీలనలకు హాజరై కూడా తమనమతముల్లో బిల్లు ఆమోదించబడడం తమ కిష్టములేదని ప్రకటించి నేడు వాకౌట్ జరిపారు. క్లాజులవారీ పరిశీలన పూర్తికాక మునుపుమంత్రులుకూడా సెమినల్ డెమోక్రాట్లు, యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ వారుకూడా సభలో హాజరుకావడం మానివేశారు.

చేటి వాకౌట్‌కు శ్రీ బి. సదాశివన్ నాయకత్వము వహించారు.

శిస్తు హెచ్చింపు రైతుల్ని నిరుపేదల్ని చేస్తుందని ఆయన అన్నారు. వ్యవసాయానికై పెట్టుబడి పెట్టే శ్రద్ధ రైతుకు నశిస్తుందన్నారు. వ్యాపారస్తుల్ని, అధిక జీతాలు అర్జించేవారిని ప్రభుత్వము విడిచిపుచ్చి రైతులమీద పన్ను భారము పెంచదలుస్తున్నందు కాయన విమర్శించారు.

భూమిశిస్తు హెచ్చింపు చర్య కారుణ చర్య అనీ దుర్భర్య అనీ ప్రతిపక్షాలు విమర్శించాయి.

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి బిల్లును గట్టిగా సమర్థించి, ప్రతిపక్షాలవారు చెబుతున్నంత బరువు భారము రైతులకు పెరుగదనీ ఈశిస్తు హెచ్చింపును రైతులు భరించగలరనీ పేర్కొన్నారు.

రైల్వే ప్రమాదాల వివరాలు

లోక సభలో డిప్యూటీ మంత్రి తెలిపిన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

రైల్వే ప్రమాదాలు, రైల్వే సిబ్బంది నిర్లక్ష్యంవల్ల విద్యుత్ధర్మ నిర్వహణలో లోపంవల్ల జరిగి ఉన్నట్లయితే వాటి విషయంలో ఆయా అధికారులపైన సిబ్బందిపైన తీసుకున్న చర్య వివరాలను రైల్వేలమంత్రి లోకసభలో రెండుమూడు రోజులలో ప్రకటించనున్నారు.

నేడీ విషయాన్ని రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ లోకసభలో సూచించారు.

అంతకుముందు రైల్వేలఉపమంత్రి పానవాలాఖాన్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఈ యేడాది జూన్ 28 నుండి జులై 31వరకూ 181 రైల్వే ప్రమాదాలు జరిగాయని చెప్పారు. వీటిలో 98 ప్రమాదాలు ఇంజిన్ దర్యాప్తు దశలోనే ఉన్నాయట. మిగిలిన 88 ప్రమాదాలలో కారణాలు ఇలా వివరించబడ్డాయి:

58 ప్రమాదాలు సిబ్బంది నిర్లక్ష్యంవల్ల, ఇతరుల నిర్లక్ష్యంవల్ల 8, యంత్రాలు చెడిపోయినందున 10, రైలుమార్గంలో లోపంవల్ల 7, కేవలం ప్రమాదపూర్వకంగా 7 ప్రమాదాలు జరిగాయి.

దురాక్రమణ దేశాలపై పోలీసు చర్య

త్వరలో అసమ్మతం కాగలదని రాష్ట్రపతి విశ్వాసం

మద్రాసు, ఆగస్టు 7

అంతర్జాతీయ న్యాయసూత్రాలు చట్టబద్ధమై తద్వారా పోలీసుదళాలు దురాక్రమణోద్దేశంగల దేశాలకు వ్యతిరేకచర్యలు తీసుకునే సమయం త్వరలో అసన్నం కాగలదని నిన్న రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయిక్కడ హైకోర్టు శతాబ్ద్యుత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు. ఈకోర్టులో ఉత్తమ సాంప్రదాయాలను ప్రవేశపెట్టుటకు తోడ్పడ్డ ప్రముఖ న్యాయవాదులకు ఆయన నివాళులర్పించి న్యాయమూర్తులను యెంపిక చేయుటలో నిర్వహణాశాఖ యెంతో జాగరూకత వహించవలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ యెత్తుల ప్రభావానికి గురికాకూడని న్యాయమూర్తులకు రాష్ట్రపతి హితవుచెబుతూ కేసులు పరిష్కరించే విషయంలో ఆత్మవిశ్వాసముతోను, పూర్తి తీర్పరిగాను వ్యవహరించాలన్నారు. శతాబ్ద్యుత్సవ సందర్భంలో హైకోర్టులో అమర్చబడ్డ మూడు విద్యుద్దీపాలను మీటనొక్కి వెలిగించారాయన.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. పతంజలిశాస్త్రి, కేరళ, ఒరిస్సా, మైసూరు, అస్సాం హైకోర్టుల ప్రధానన్యాయమూర్తులు, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు దేశంలోని వివిధ ప్రాంతాలకుచెందిన హైకోర్టుల న్యాయమూర్తులు వేదికపై ఆసీనులైనారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంకూడ శతాబ్ద్యుత్సవానికి హాజరైన ప్రముఖులలో కలరు. కార్యక్రమానికి ముందు రాష్ట్రపతిని పూర్ణగౌరవంగా ఉత్సవవేదికవద్దకు తీసుకురావటం జరిగింది. ఈ ఊరేగింపులో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ కలరు.

ఈ ఉత్సవ సందర్భంలో హైకోర్టు వింతశోభలతో అందంగా విరాజిల్లింది. తంతి తపాలాశాఖల అధికారులు ప్రత్యేక తపాలాబిళ్లలను విడుదల చేశారు. శతాబ్ద్యుత్సవసభకు భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా అధ్యక్షతవహించారు. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్రయ్యర్, అతిథులకు స్వాగతం చెప్పారు. మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాంమేధీ, డా॥ వి.వి. రామస్వామిఅయ్యర్, డా॥ పాశాల వెంకటరామయ్యార్ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

వారం రోజులైనా పత్తా తెలియని నేపాల్ డకోటా

న్యూఢిల్లీ, ఆగస్టు 7

గత బుధవారంనుండి గల్లంతయిన నేపాల్ ఎయిర్‌లైన్స్‌డకోటా విమానము పత్తా నేటివరకూ లభించలేదు ఈ విమానం కోసం వెతుకుతున్న ప్రదేశాలలో తీవ్రమయిన వర్షాలు కారణంగా దర్యాప్తు బృందాల పని సరిగా సాగడంలేదని తెలుస్తున్నది.

ఈ గల్లంతయిన విమానములో భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ ఎస్.పి. ధాపా కూడా ఉన్నవిషయము పాఠకులకెరిగినదే.

ప్రత్యేక వివాహాల చట్టానికి సవరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ప్రత్యేక వివాహాల చట్టాన్ని సవరించుటకు నేడు రాజ్యసభలో న్యాయమంత్రి శ్రీ ఎ.కె. సేన్ ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

హుజూరునగర్ హైస్కూలు భవనం

నల్లగొండ, ఆగస్టు 7

నల్లగొండ జిల్లా పరిషత్ విద్యాస్థాయీసంఘం హుజూర్ నగర్ హైస్కూలు భవనం మరమ్మతుకై 8400 రూపాయలు మంజూరు చేసింది.

గుల్హాతీ కమిషన్ నివేదిక

14 అధ్యాయాలు సమర్పణ

మరోనాల్గు అధ్యాయాలు వారందినాల్లో అందజేయ బడగలవట

న్యూఢిల్లీ, ఆగస్టు 7

కృష్ణా గోదావరీ నదీ జలాల వివాదాన్ని పరిశీలించడానికి నియమింపబడిన గుల్హాతీ కమిషన్ తన నివేదికలో కొంత భాగాన్ని కేంద్రానికి సమర్పించింది.

కేంద్రానికి గుల్హాతీ కమిషన్ ఇప్పటికి నివేదించినవి 14 అధ్యాయాలు మాత్రమే. మరోనాల్గు అధ్యాయాలు అందజేయాల్సి ఉంది. మొత్తం కమీషన్ నివేదిక 18 అధ్యాయాలుగా తయారవుతున్నది.

మిగిలిన 4 అధ్యాయాల నివేదిక కూడా మరో వారందినాల్లో కేంద్రానికి అందజేస్తారని తెలుస్తున్నది.

రాజ్యసభలో నిన్న శ్రీ వాజపేయి ప్రశ్నకు జవాబిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహ్మదు ఇబ్రాహిం యీ విషయం తెలిపారు.

పాకిస్తాన్ ఎంత బాకీఉన్నదీ ఇంకా తేలలేదు!

న్యూఢిల్లీ, ఆగస్టు 7

దేశవిభజనకు ముందు తెక్కలను బట్టి, ఆ తర్వాత లెక్కలను బట్టి పాకిస్తాన్ ప్రభుత్వం భారతదేశానికి ఇవ్వదేలినడబ్బు ఎంతో ఇంకా ఒక ఒప్పందానికి రావడం జరుగలేదని నేడురాజ్యసభలో కేంద్రార్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి తెలిపారు.

రక్షణశాఖకుచెందిన ఆస్తిని విలువకట్టేటాయింపు జరవడం ఇంకాజరుగనేలేదట అలాగే ఆదాయంపన్ను బకాయిలు, పెన్షన్ల క్రిందబాకీఉన్న మొత్తాలు, దేశవిభజనకు పూర్వం స్థితినిబట్టి వస్తువులరంగల క్లెయిములు- ఇవన్నీ ఇంకా తేలలేదని శ్రీ మురార్జీ చెప్పారు.

ఈలెక్కలన్నీ చూసుకుంటే చాలా మొత్తం ఈ క్లెయిములు రావలసిన డబ్బుకింద ఇమిడిఉన్నదనీ దీన్ని పరిష్కరించుకోడానికి జరిగిన ప్రయత్నాలేమీ ఫలించలేదనికూడా శ్రీ మురార్జీ అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ మురార్జీ పాకిస్తాన్ ఇవ్వదేలిన మొత్తం కాకి ఎంతో చెప్పనిరాకరించారు. దానివలన సంప్రదింపులు ఇబ్బందికి లోనవుతాయని అయన అన్నారు.

సైనికోద్యోగుల పెన్షన్ రేట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

అధికస్థాయి క్రిందితరగతి సైనిక ఉద్యోగుల పెన్షన్ రేట్ల పెంచిస్తూ భారతప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. ఈమధ్య వేతనపుస్కేళ్ళ సవరింపు దృష్ట్యా ఈ రేట్ల పెంచడం జరిగింది.

విషాహారం వల్ల పక్షవాతం సోకినకేసులు

లోకసభలో ఆహార ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

యునైటెడు స్టేట్సునుండి కానుకగా లభించిన పిండివిషమయం కావడంపై ప్రభుత్వం జరుపుతున్న దర్యాప్తు ఇంకా పూర్తికాలేదని ఆహార వ్యవసాయ ఉపమంత్రి ఎ. ఎం. థామస్ నేడు లోకసభలో తెలిపారు.

ఈ పిండి తినడంవల్ల సుమారు 600 మందికి పక్షవాతం సంక్రమించింది. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాలలో ఈ పిండితో తయారుచేసిన పదార్థాల తిన్న 450 మందికి, అస్సాంలోని దారాంగ్ జిల్లాలో 180 మందికి పక్షవాతం సంక్రమించింది. ఈ పిండిలో ట్రిక్రెసిల్ ఫాస్ఫేట్ కలపినట్టు కనుగొనబడింది. ఇది ప్లాస్టిక్ పరిశ్రమలో వాడే రసాయనిక పదార్థం.

రాష్ట్రమంత్రిమండలి నియామకం చెల్లనేరదన్న రిట్ కొట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 7

ముఖ్యమంత్రిని తప్ప మిగిలిన రాష్ట్ర మంత్రులను గవర్నరే స్వయంగా నియమిస్తూన్నట్లు వెల్వడిన ఉత్తర్వును పేర్కొంటూ రాష్ట్ర శాసనసభా స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న ఆ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధం కాబట్టి మంత్రుల పదవులు నిర్వహించే వీలులేకుండా స్టే ఇవ్వాలని కోరుతూ పెట్టుకున్న రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహన రెడ్డి నేడు కొట్టివేశారు.

గవర్నరు ముఖ్యమంత్రినిమాత్రమే నియమించ వచ్చును గాని మంత్రుల్ని స్వయంగా నియమించే వీలులేదని ముఖ్యమంత్రి సలహాపై మాత్రమే మంత్రుల్ని నియమించాలని కాగా ప్రస్తుత సంజీవరెడ్డి మంత్రి మండలిని నియమిస్తూ గవర్నరు చేసిన ఉత్తర్వు చెల్లనేరదని శ్రీ లచ్చన తనరిట్ దరఖాస్తులో పేర్కొన్నారు. ఈసందర్భముగా ఆయన రాష్ట్రపతి ప్రధాని సలహాపై కేంద్ర మంత్రి మండలిని నియమించిన ఉదాహరణను కూడా చూపించారు. ముఖ్యమంత్రి యితర మంత్రులూ అక్కడక్కడనే ప్రమాణాలు స్వీకరించారు కాబట్టి ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్ నియమించారనే వీలులేదని ఆయన అభిప్రాయపడ్డారు.

అనేక ఆర్థిక బిల్లుల్ని కూడా మంత్రిమండలి సభ్యులు ప్రవేశపెట్టడం అక్రమమని పేర్కొంటూ తన రిట్ దరఖాస్తులో శ్రీ లచ్చన్న ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన అదనపు భూమిశిస్తుబిల్లును గవర్నర్ ఆమోదాన్ని పంపకుండా స్టే ఉత్తర్వు ఇవ్వాలనికోరారు.

రిట్ దరఖాస్తును ఆమోదించే దశలోనే న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి దరఖాస్తులోని అంశాలతో తాను ఏకీభవించడం లేదంటూ త్రోసిపుచ్చారు.

శ్రీ లచ్చన్న తరపున శ్రీ వి. ఎ. చౌదరి వాదించారు.

వాతావరణ శాఖ ఉద్యోగుల సమావేశం

పూనాలో ఈనెల 10నుంచి 18 వరకూ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

వాతావరణశాఖ డైరెక్టరుల సమావేశము పూనాలో యీ నెల 10వ తేదీనుంచి 18వ తేదీవరకూ జరుగుతుంది. కేంద్ర రవాణా, కమ్యూనికేషన్‌ల మంత్రి, శ్రీ అగ్‌జీవన్ రామ్ యీ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆహార పరిశోధనాలయాల డైరెక్టరు జనరల్, శ్రీ వి. ఆర్. కృష్ణారావు ఈసమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీలలోని వాతావరణశాఖ ప్రాంతీయ కార్యాలయాల డైరెక్టర్లు, తదితర వాతావరణ శాస్త్ర నిపుణులూ యీ సమావేశములో పాల్గొంటారు.

ఆహార పదార్థాల కల్తీ నిరోధం

గట్టి చర్యల తీసుకోవడానికి కేంద్రం యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఆహారపదార్థాలకల్తీ నిరోధ చట్టాన్ని సమర్థంగా నిర్వహించుటకు తొలి నేరానికి రు. 500 జరిమానా విధించుటను గూర్చి కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ నేడులోకసభలోఒకప్రశ్నకు వ్రాతమూలకముగా సమాధానమిచ్చారు.

ప్లానింగ్ కమిషన్ ఆహార పదార్థాల కల్తీ నిరోధానికి తగు చర్యలు సూచించ ఒక కమిటీని వేయగా అది ఈ సూచనల సిఫారసు చేసింది. ఆహారపదార్థాల విక్రయించే వారు లైసెన్సుఫీజుతోసహా కొంతమొత్తాన్ని డిపాజిట్ చేయాలనే సూచన గూడా చేయబడింది. లైసెన్సు నిబంధనల ఉల్లంఘిస్తే యీ డిపాజిటు జప్తు చేయబడుతుంది.

రంగా ఓటమే మాధ్యేయం

చిత్తూరు ఉపఎన్నికలలో కాంగ్రెస్‌ను బలపరచడానికి శ్రీ సుందరయ్యచేకారణాలవివరణ

హైదరాబాద్, ఆగస్టు 7

చిత్తూరు నుండి లోకసభకు జరిగే ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తూ ఉండటం స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఎన్. జి. రంగా ఎన్నికకాకుండా నిరోధించడానికేనని నేడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య తెలిపారు.

శ్రీ సుందరయ్య పత్రికా సమావేశములో మాట్లాడుతూ స్వతంత్రపార్టీ కన్నా కాంగ్రెసు తక్కువ అభివృద్ధి నిరోధకమైనది, హానికరమైనది అని తెలిపారు. అందువలన ఈ రెంటిలో తక్కువకీడు కలిగించే దానినే ఎన్నుకుంటున్నామని అన్నారు.

స్వతంత్రపార్టీ తటస్థవైఖరి విధానాన్ని వ్యతిరేకిస్తున్నదని సామ్రాజ్యవాద కూటాలతో పొత్తు కొనసాగుతున్నదని భూ సంస్కరణలకు వ్యతిరేకమని రంగా అనేపార్టీ అన్ని అభివృద్ధికర విధానాలకు వ్యతిరేకమని వీరు వర్ణించారు.

కాంగ్రెసు అభ్యర్థిని ఈ ఉపఎన్నికలో బలపరచడం కాంగ్రెసు విధించే అదనపు భూమిశిస్తును బలపరుస్తున్నటులకాదా? అని ప్రశ్నించగా కాంగ్రెసు పన్నుల విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరచడం లేదని దానికి రంగా ఓటమి కావాలన్నారు. శ్రీ సుందరయ్య కాంగ్రెసు ఎలాగూ అధికారంలోఉన్న సంస్థ. దానినభ్యుడు మరోకరు పెరుగడంవలన నష్టము ఏమీలేదని వీరన్నారు. కాంగ్రెసు

స్వామి చిన్మయానంద

హైదరాబాద్, ఆగస్టు 7

స్వామి చిన్మయానందజీ బొంబాయినుండి ఈనెల 8 వ తేదీ ఉదయం పది గంటలకు ఇక్కడికి వస్తున్నారు. వీరు ఆంధ్ర యువతీమండలి భవనములో 8 వ తేదీ సాయంత్రం 6-30 నుండి 8-30 వరకు ఉపన్యసిస్తారు. ఆగస్టు 9,10,11 తేదీలలో బాలాజీ భవనంలో ఉదయం, సాయంత్రం తమ ప్రవచనాన్ని కొనసాగిస్తారు.

స్వతంత్రపార్టీ- రెంటిలో భూస్వాములు, పెట్టుబడిదారులు ఉన్నారు కాని కాంగ్రెసు స్వతంత్రపార్టీ అంత అభివృద్ధి నిరోధకమయినది కాదు అని రంగా అనేపార్టీ అన్ని అభివృద్ధికర విధానాలకు వ్యతిరేకమని వీరు వర్ణించారు.

కాంగ్రెసు అభ్యర్థిని ఈ ఉపఎన్నికలో బలపరచడం కాంగ్రెసు విధించే అదనపు భూమిశిస్తును బలపరుస్తున్నటులకాదా? అని ప్రశ్నించగా కాంగ్రెసు పన్నుల విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరచడం లేదని దానికి రంగా ఓటమి కావాలన్నారు. శ్రీ సుందరయ్య కాంగ్రెసు ఎలాగూ అధికారంలోఉన్న సంస్థ. దానినభ్యుడు మరోకరు పెరుగడంవలన నష్టము ఏమీలేదని వీరన్నారు. కాంగ్రెసు

లోక్‌సహాయక సేన శిక్షణ శిబిరం

మంచిర్యాలపద్ద సెప్టెంబర్ 1 నుండి

హైదరాబాద్, ఆగస్టు 7

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలవద్ద సెప్టెంబర్ 1 వ తేదీనుంచి లోక్‌సహాయక సేన శిక్షణశిబిరం ఒకటి ప్రారంభమవుతుంది. ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థుల నిర్ణయం, నియామకం మంచిర్యాలలో ఆగస్టు 29 వ తేదీనుంచి ప్రారంభమవుతుంది.

ఈ శిబిరం 60 రోజులపాటు జరుగుతుంది. ఎట్టి విద్యార్హతలు లేకుండా బలిష్టమైన శరీరం కలిగివుండి 18-40 సంవత్సరాలమధ్యవయసుగల పురుషులందరూ-ఎన్. సి. సి. ఎ. సి. సి. శిక్షకులు మాజీ సైనికులు, మొదలైన వారుతప్ప చేరవచ్చు. శిక్షణ సమయములో అభ్యర్థులకు ఉచిత భోజన, నివాసవసతి, బట్టలు, వైద్య సౌకర్యాలు కల్పించబడుతవి. అభ్యర్థులకు ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యం, ఫీల్డుకాపిటు, ఫీల్డు ఇంజనీరింగ్, లైఫిల్ ట్రయినింగులను నేర్పుతారు. 60 రోజుల శిక్షణానంతరం ప్రతిఒక్క అభ్యర్థికి 15 రూపాయలు స్వంత ఖర్చులకు ఇస్తారు. సుశిక్షితులయిన అభ్యర్థులను న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి ప్రభుత్వ ఖర్చుతో ఢిల్లీసంపంపుతారు వీరిని సైనికులుగా వీలువడం జరగదు

నల్లగొండజిల్లా హరిజన సంక్షేమ మహాసభ

నల్లగొండ, ఆగస్టు 7

నల్లగొండజిల్లా హరిజన సంక్షేమ మహాసభ ఈనెల 11 వ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి అధ్యక్షతన జరుగుతుంది. ప్రజాపరిషత్ పంచాయత్ రాజ్ మంత్రి డా॥ చెన్నారెడ్డి ఈమహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. దీనికి ఈ జిల్లామండిదాదాపు 2 వందల మంది డెలిగేటులాహాజరవుతారు.

పెళ్ళిళ్ళు-తదితర శుభ సందర్భాలలో

ఫౌంటెన్

కన్వేషన్ కూపన్లను బహుమతిగా ఇవ్వండి అది ఆదర్శమైనది, ఉపయోగకరమైనది

ఫౌంటెన్ ఎలక్ట్రిక్ ప్రొడక్ట్స్

శాఖలన్నిటిలా దొరుకును

పరిశ్రమల్లో క్రమశిక్షణాస్ఫూర్తి

కార్మికమంత్రుల సమావేశంలో శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పరిశ్రమలలో క్రమశిక్షణాస్ఫూర్తిని ప్రవేశపెట్టడమువల్ల పురుషుల పని గంటల నష్టం చాలవరకూ తగ్గినదనీ, పరిశ్రమలలో అశాంతి తగ్గినదనీ, అందువల్ల దానిని వెనక్కుతీసే ప్రసక్తి ఉండరాదనీ కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్పన, ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇళ్ళకు రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశములో మాట్లాడుతూ చెప్పారు.

ఈ సందర్భములో ఆయన పనిగా చట్టాలు చేయడం కంటె సహకారం, సౌహార్దం సామరస్యాలద్వారా హెచ్చు ఫలితాలు సాధించవచ్చుననీ, ఈ క్రమశిక్షణాస్ఫూర్తిని అమలు జరపడములో రాష్ట్రకార్మిక మంత్రులు హెచ్చు ఆసక్తి తీసుకోవాలనీ శ్రీ నందా అన్నారు.

గత రెండేళ్ళలో క్రమశిక్షణాస్ఫూర్తిని అమలు జరిపి చెప్పుకోగ విజయాలను సాధించారనీ, అయితే పురుషుల పని గంటల నష్టాన్ని సగానికి తగ్గించాలనీ, ప్రస్తుతము 21 లక్షల పని గంటల నష్టమవుతున్నాయనీ, తృతీయ ప్రణాళిక ఆఖరుకు దీనిని 18 లక్షలకు తగ్గించాలనీ ఆయన అన్నారు.

ఉత్పత్తిశక్తి పొందితేదప్పటు కార్మికులకూ, ఒటు ప్రజలకూ చేయగలిగించేమీ లేదనీ, మేనేజిమెంటులో కార్మికుల భాగస్వామ్యాన్ని పెంపొందించే విషయములో కార్మికమంత్రులు ఎక్కువ ఆసక్తిని చూపాలని కూడా చెప్పారు.

....—

అడిగ్ మెట్టు పాఠశాలలో మధ్యాహ్నభోజన సౌకర్యం

హైదరాబాదు, ఆగస్టు 7

అడిగ్ మెట్టులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలయందు ప్రభుత్వ పక్షమున ఇన్వయిటైన 150 విద్యార్థుల మధ్యాహ్నభోజన సౌకర్యమును గూర్చి, పోషకుల సర్వసభ్య సమావేశము ఈ నెల 5న జరిగెను. ఇందు శ్రీ వి. శంకరయ్య (అధ్యక్షులు), శ్రీ జంగయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ కె. లక్ష్మణాచారి (ప్ర.ఉ. (కార్యదర్శి), శ్రీ యం. నర్సిములు (శోభధికారి), మరియు 11 గురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవముగా ఎన్నికకైరి. ఈ ఉద్యమము ఇయ్యదగుగా కొనసాగుటకై రూ. 200 పన్ను రూపమున రూ. 150 ధరరూపమున నలిగిరాకుల నొసంగువాగ్దానములు జరిగెను.

నానకరాం భగవాన్‌దాస్ కళాశాల విద్యార్థి సంఘం

హైదరాబాదు, ఆగస్టు 7

నానకరాం భగవాన్‌దాస్ కళాశాల విద్యార్థి యూనియన్ యెన్నికలు యీ నెల 4వ తేదీన జరిగి యీ దిగువవారు ఎన్నికయ్యారు.

విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు పి. శేషవరెడ్డి, ఉపాధ్యక్షుడు వి. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి పి. ప్రభాకరరెడ్డి; తెలుగు సాహిత్య సంఘాధ్యక్షుడు టి.ఎస్. కృష్ణమూర్తి. ఉర్దూ సాహిత్య సంఘాధ్యక్షుడు మహ్మద్ ముఖర్లల్లాఖాన్. హిందీ సాహిత్య సంఘాధ్యక్షుడు లక్ష్మీప్రసాద్.

నేను అత్యంత అభిమానంతో సిఫారసు చేయుచున్నాను.

మదన్ గార్ కోత్వాల్

హైదరాబాద్ పోలీస్ (సి.ఎ.ఆర్.)

(శ్రీ బి. వి. డి. ప్రసాదరావు)

ఇంగ్లీషు నుండి తర్జుమా.

ఇట్లు వ్రాయుచున్నారు. 1931 జూన్ 8వ తేదీ డాక్టర్ లుఖ్మాన్ గారి (నేత్ర పరీక్షా నిపుణులు) చే నేత్ర పరీక్ష చేయించుకున్నాను వీరు సికరవరచిన అద్దములు స్వీకరించితిని, వీరి పాండిత్యమును పరీక్షించుటకై, వీరి అధునాతన షోరూం జనరాలాప్టిషియన్, నిజాం మహిరోడ్, హైదరాబాద్ చూచుట తటస్థించినది వీరి నేత్ర పరీక్ష సైంటిఫిక్ పద్ధతిగానుండుటను ముదావహము. నేత్రపరీక్షానంతరము వారిచ్చిన అద్దములు నాకు చాల అనువుగా నున్నవి. ఎవరికైనను నేత్ర సంబంధ చికిత్స చేయించుకొనవలెనని యున్నతప్పక డాక్టర్ లుఖ్మాన్ గారి సేవ పొందగలరని గర్వముతో సిఫారసు చేయుచున్నాను. వీరికి ఇతోధిక ప్రఖ్యాతి, విజయము లభించుగాక యని కోరుచున్నాను.

సం॥ తేది 8-6-61

మీరును నేత్రపరీక్షకు, కంటి అద్దములు పొందుటకు ప్రఖ్యాత నేత్రపరీక్షకుని సేవను పొందండి.

శుభకృత్ సం॥ శ్రావణ శు॥ పంచమి ఉ 8-34 స్వాతి సా 4-58 రా వ 11-0 మొ: 12-44 వరకు (శాలివాహన శకము: 17-5-1884) 8-8-1962 బుధవారము

"అతఁడతిభక్తిఁ దలఁచె
దేవానుచరుని నపుడ
యక్కుండ ధారుఁడు
నరుగుదెంచె నరుగు
దెంచినతఁడు నిజాను
భావ జనిత గంధ
పుష్పములఁ బూజ జన
మొనర్చి."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

8 జూలై 1962

బుధవారము

ఉత్తర సరిహద్దులలో ప్రమాదకర పరిస్థితి

—[o]—

లోక్‌సభలో సమావేశపు మొదటిరోజున నే ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఉత్తర సరిహద్దుల పరిస్థితిని గురించి ఒక వివరమైన ప్రకటనను కావించినారు. ఈ ప్రకటన జరుగుటకు రెండు మూడు రోజుల ముందు భారతప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి వొకరు జనీవాలో ఒక టెలికాస్టు ఇంటర్వ్యూలో కమ్యూనిస్టు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యి వెలిబుచ్చిన అభిప్రాయాలకు తగిన జవాబును ఇచ్చియున్నారు. మార్షల్ చెన్‌యి టెలికాస్టు ఇంటర్వ్యూలో తెలిపిన సంగతులను అబద్ధాలు పుట్టగా, తప్పుల తడకగా అభివర్ణించ వచ్చును. కమ్యూనిస్టు చైనా భారత భూభాగముపై దురాక్రమణను అసలు చేయనే లేదనియు, పన్నెండు సంవత్సరాల క్రిందట తమకు స్వాతంత్ర్యము దొరికినపుడు తమ సైన్యాలున్న ప్రదేశములో మాత్రమే యిప్పటికీ అవి ఉన్నవనియు, తమ భూభాగాన్ని భారత దేశానికి ముట్టచెప్పుటకు తమ ప్రజలు అంగీకరించరనియు, దలైలామా భారతదేశములో ప్రవేశించు నంతవరకు భారత ప్రభుత్వము చైనా దురాక్రమణ చేసినదని అనలేదనియు, యీ మార్షల్ వితండవాదన, పన్నెండు వేల చదరపుమైళ్ళకు మించిన భారత భూభాగాన్ని దురాక్రమణచేసి ప్రతినిమిషము మన ఉత్తర సరిహద్దులలో యుద్ధోన్మాదాన్ని ప్రదర్శించుచున్న కమ్యూనిస్టు చైనా విదేశాంగ మంత్రి యిట్టి అసత్యాలను ప్రచారము చేయుటలో ఆశ్చర్యము లేదు. కమ్యూనిస్టు చైనాలో రాజకీయ నాయకులనుకునే వారికే శాంత్యభిలాష లేదు. ఇక కరడు గట్టిన ఒక మార్షల్ మనస్తత్వమునందు యుద్ధోన్మాదము, సామ్రాజ్యవాదము తప్ప మరేమి కనుపించగలదు!

ఉత్తర సరిహద్దులలో కమ్యూనిస్టు చైనా దురాక్రమణ కావించిన భూభాగాన్ని తిరిగి సంపాదించుకొనుట మొదటి కర్తవ్యము. ఇకముందు కమ్యూనిస్టు చైనా దురాక్రమణ సైన్యాలను మన సరిహద్దులలోనికి చొచ్చుకొని రాకుండా గట్టి కట్టుదిట్టాలు చేయడము రెండవ కర్తవ్యము. ఈ రెండు కర్తవ్యాలను ఒకేసారి పూర్తిచేయుటకు భారత ప్రభుత్వము తీవ్రమైన కృషి సలుపుచున్నది. రెండు సంవత్సరాల క్రిందటి వరకు ఉత్తర సరిహద్దుల ప్రాంతములో మన సైన్యాలకు కీలకమైన రక్షణ స్థావరాలు లేవు. కానీ యీ రెండు సంవత్సరాలలో ఉత్తర సరిహద్దుల రక్షణకు భారతప్రభుత్వము ప్రశంసనీయమైన పథకమును అమలు జరిపినది. అందువలననే కొద్దిరోజుల క్రిందట గాల్వన్ లోయలోగాని, చిప్‌చాప్ నదీ ప్రాంతములోగాని, పాంగ్‌గాంగ్ సరస్సు సమీపములోగాని కమ్యూనిస్టు చైనా తలపెట్టిన దురాక్రమణ కార్యక్రమము సఫలము కాలేదు. ఎక్కడికక్కడ కమ్యూనిస్టు చైనా సైనికుల పురోగమనాన్ని భారత సైనికులు వీరోచితముగ యెదుర్కొని అడ్డుకొంటున్నారు. రెండు సంవత్సరాల క్రిందట యెంత సులభముగా కమ్యూనిస్టు చైనా దురాక్రమణ శక్తులు మన భూభాగములోనికి దొంగలవలె చొచ్చుకొని వచ్చినారో అంత సులభముగా యీరోజు వచ్చుటకు వీలులేదు. రోజురోజుకు ఉత్తర సరిహద్దులలో మన రక్షణబలాల శక్తి పెరుగడము చైనా కమ్యూనిస్టు సామ్రాజ్యవాదులకు కన్నెర్రగానున్నది అందుచేతనే నిప్పులు తొక్కిన కోతివలె కమ్యూనిస్టు చైనా విస్తరణవాదులు ఎగిరిపడుతున్నారు; వెర్రి ఉన్మాదముతో చిందులు తొక్కుతున్నారు; నక్కజిత్తులు వేసి భారతదేశమే తమభూభాగమును దురాక్రమణ చేసినదని అబద్ధారోపణలు చేస్తున్నారు. కాని సభ్యప్రపంచానికి కమ్యూనిస్టు చైనా ఆటవిక తత్వము యొక్క, అనాగరిక విధానాల యొక్క నగ్న స్వరూపము చక్కగా తెలియును. అందువల్ల మావోల, మార్షల్‌ల యుద్ధోన్మాద ప్రలాపములకు మభ్యపడేవారెవరును ఉండరు.

భారతదేశానికి యేదేశముతోనూ యుద్ధమును తెచ్చిపెట్టుకోవాలనే కోరికలేదు; ఇదినాగరిక భారతజాతి సంప్రదాయము కాదు. శ్రీజవహర్‌లాల్ నెహ్రూ చైనా దురాక్రమణ సమస్యను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుటకు సకల ప్రయత్నములను చేయుచున్నారు. ఈ విషయములో శ్రీ నెహ్రూ ప్రదర్శించుచున్న ఓరిమి అపరిమితముగా నున్నది. అయినప్పటికిని కమ్యూనిస్టు చైనా సంప్రదింపులకు సిద్ధముగాలేదు. భారత భూభాగముపై జరిపిన దురాక్రమణను ఖాళీచేసిన పక్షమున సరిహద్దు వివాదమును గురించి చర్చించుటకు పెకింగు వెళ్ళుటకైనా శ్రీ నెహ్రూ సిద్ధముగానున్నారని తెలియచున్నది; కాని కమ్యూనిస్టు చైనా ధోరణి నిరాశాజనకముగా నున్నదని శ్రీ నెహ్రూ లోక్‌సభలో తెలిపినారు. భారత ప్రభుత్వము కావించిన నిర్మాణాత్మకమైన సూచనలను కమ్యూనిస్టు చైనా అంగీకరించుటలేదు. ఏది యేమయినప్పటికిని కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని భారతదేశము దృఢముగా యెదుర్కొనగలదు.

ధాన్యాల లోకు చిల్లర ధరలు

వ్యత్యాసం ఉన్నదనీ అది అధికంగా మాత్రం లేదనీ లోకసభలో థామస్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

దేశంలో ఆహార ధాన్యాల టోకు ధరలకు చిల్లర ధరలకూ మధ్య చాలా తేడా ధరల మార్పు ఉన్నట్లు నేడు లోకసభలో ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్ చెప్పారు.

టోకు వ్యాపారస్థులనుండి ధాన్యం చిల్లర వర్తకులు కొని వారి లాభాలు రవాణాఖర్చులు కలుపుకోవలసి రావడము వల్లనే యీ తేడా ఉంటున్నదనీ ఏమైనా టోకు చిల్లర ధరల మధ్య వ్యత్యాసం ఏడంత అధికంగాలేదనీ కూడా థామస్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

యు.పి. ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లలో గోధుమ, బియ్యం చిల్లర అమ్మకం ధరలు పెరిగాయనీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదనీ ప్రశ్నించగా థామస్ దేశమంతటా గోధుమధరలు సరళమైన స్థాయిలోనే ఉన్నాయన్నారు.

యు.పి.లో కావలసినన్ని చవుక ధాన్యం దిగుమతి అయినది. వాటిని 15 వేల టన్నుల గోధుమ ధాన్యం ప్రతి నెలా విడుదల చేస్తున్నారు. అయితే 12 వేల టన్నులు మాత్రమే అమ్మకమవుతున్నాయి. ఒరిస్సాలో కొరతను తొలగించడానికి కలకత్తానుండి 8 వేల టన్నుల బియ్యము అందజేయబడుతున్నది అనికూడా థామస్ చెప్పారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మిండే ఒక ప్రశ్నకు జవాబిస్తూ క్రిందటి సంవత్సరం ధరలకన్న యీ సారి ఒరిస్సా పశ్చిమ బెంగాలు ధరల్లో తేడా ఉండలేదు చెప్పారు.

యు.పి.లో భూమిశిస్తు 50 శాతం పెంచబడుతున్నందున ధాన్యాల ధరలు పెరగకుండా చూస్తామని వేమి ఇవ్వాలని శ్రీ మహావీర్ త్యాగి కోరారు. యు.పి.లో తలపెట్టబడిన ఆదనపు శిస్తు విధింపువల్ల ఎట్టి ప్రభావము ఉంటుందో తాను చెప్పలేనని యిప్పుడు మాత్రం ధరలు సాధారణ స్థాయిలోనే ఉన్నాయనీ థామస్ అన్నారు.

ధాన్యపు ధరల స్థిరీకరణకై అశోక్ మెహతా కమిటి సిఫార్సులు అమలుజరుపబడ్డాయా అని శ్రీ మతి రేణుచక్రవర్తి ప్రశ్నించగా ధాన్యం కల్పించుకొని వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ధరల స్థిరీకరణకు ముఖ్యావసరం అధికోత్పత్తి అన్నారు. ఏడో కొన్నిచోట్ల రైల్వే రవాణా ఇబ్బందులవల్ల తప్ప మిగిలిన చోట్ల ఇప్పటివరకూ ఏమీ సమస్య లేదన్నారు.

— —

బర్మింగ్‌హాం భారతీయులకు సొంత సినిమాహాలు

లండన్, ఆగస్టు 7

బర్మింగ్‌హామ్‌లోని భారతీయులూ పాకిస్తానీలూ తమ తమ దేశాలనుంచి వచ్చే ఫీలిమ్‌లను తమ సొంత సినిమా ప్రదర్శనశాలలో చూచే సౌకర్యం ఏర్పడినది.

బర్మింగ్‌హామ్ శివార్లలో ఒకటైన స్మెథ్‌విల్‌లో ఒక సినిమాహాల్‌ను బ్రిటన్‌లోని ఇండో-పాక్ సోషల్ వెల్ఫేర్ సినిమా సొసైటి సేకరించినది, ఆ హాలుకు పౌ 10,000లు అయినది. ప్రొజెక్టర్, తెర, సీట్లువంటి వాటికి ఇంకో పౌ 5,000 లు ఖర్చు చేస్తామని ఆ సంఘం కార్యదర్శి శ్రీ ఎమ్. సర్దార్ చెప్పారు. సినిమాహాలును క్లబ్ థియేటర్‌గా నిర్వహించాలని సంకల్పించినారు. సభ్యులకూ, వారి కుటుంబాలకూ మాత్రమే యీ సౌకర్యం. విశేష కాలక్షేపం ఏర్పాటు చేయడమేగాని, లాభాలు సంపాదించే ఉద్దేశం లేనేలేదన్నారు.

— —

కరీంనగర్ కాలేజి విద్యార్థిసంఘ ఎన్నికలు

కరీంనగర్, ఆగస్టు 7

కరీంనగర్ ఎస్. ఆర్. ఆర్, ప్రభుత్వ కళాశాల విద్యార్థియూనియన్ ఎన్నికలు యీ నెల 3వ తేదీన జరిగి యీ దిగువవారు ఎన్నికైనారు.

కె. నర్సింగరావు (అధ్యక్షుడు), సి.హెచ్. శ్రీరామారావు (ఉపాధ్యక్షుడు). డి. రాజేశ్వరరావు (కార్యదర్శి). వి. రామనారాయణ (సంయుక్త కార్యదర్శి).

—....

డెన్మార్కుకు భారతరాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

బుఖారెస్టులోని భారత రాయబార కార్యాలయంలో ఛార్జిడి అఫేర్స్‌గా పని చేస్తున్న శ్రీ కరుణాకర మీనన్ కన్నం పిళ్ళైను డెన్మార్కుకు భారత రాయబారిగా నియమించారు.

అనంతపురం జిల్లాలో కాటక పరిస్థితులు

ప్రభుత్వం చేయగల్గిన సహాయాన్ని ఇస్తూనే ఉన్నదని మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 7

అనంతపురం జిల్లాలోని కామవరిస్థితులు ప్రభుత్వం ఎరిగిఉన్నదని అక్కడి ప్రజలకు చేయదగు సహాయాన్ని ప్రభుత్వము చేస్తున్నదని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసనమండలిలో ఎన్. సదాశివన్ కాల్ అటెన్షన్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

గత అయిదు సంవత్సరాల నుండి అనంతపురం జిల్లా కాటక పరిస్థితులు ఎదుర్కొంటున్నది. ప్రభుత్వం రైతులకు ఇవ్వగల్గిన సహాయాన్ని ఇస్తున్నది- వేలాది ప్రజలు ఈ జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు వలసవెళ్ళిపోతున్నారనడం సరికాదని పని పాటలకొరకై ఇతర జిల్లాలకు కార్మికులు వెళ్ళుతూ ఉండటం ఎప్పుడూ జరుగుతూ వుండేదేనని తుంగభద్ర కాలువ స్కీములో 12 వేల మంది పనిచేస్తూ జీవన వృత్తిని సంపాదిస్తున్నారనీ మంత్రి వివరించారు.

...—

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, ఆగస్టు 7

లోగా ప్రకటించిన విధంగా 1962-63 వ. సం.రంలో షెడ్యూలు కులాలకు షెడ్యూలుజాతులకు, ఇతర వెనుకబడిన తరగతులవారికి భారత ప్రభుత్వము ఇచ్చే స్కాలర్‌షిప్పుల (కొత్తగా గానీ, పునరుద్ధరణకు గానీ) కు హైదరాబాదులోని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరుకు దరఖాస్తులను పంపేగరుపునకు దిగువ విధంగా పొడిగించారు.

1. భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పుల పునరుద్ధరణకుదరఖాస్తుఫారాలను 1962 ఆగస్టు 25 వ తేదీవరకు పంపాలి.

2 భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులకై మొదటిసారిగా ఇచ్చేదరఖాస్తుఫారాలను 1962 సెప్టెంబరు 1 వ తేదీవరకు పంపాలి.

— —

చలనచిత్ర ఆర్థిక సహాయ సంస్థ నుండి కన్నడ చిత్రానికి అప్పు

బొంబాయి, ఆగస్టు 7

"నంత్ తుకారాం" అనే కన్నడ చిత్ర నిర్మాణానికిగాను మద్రాసులోని శ్రీ గణేష్ ప్రసాద్ మూవీస్ సంస్థకు చెందిన శ్రీ బి. రాధాకృష్ణకు చలనచిత్ర ఆర్థిక సహాయసంస్థ డైరెక్టర్ల మండలి రెండు లక్షల రూపాయలు అప్పు మంజూరుచేసింది. ఈచలనచిత్రానికి దర్శకులు శ్రీ సుందరరావు నాథ్‌కర్ణి.

— —

ఒరిస్సా శాసనసభా కాంగ్రెసు పార్టీ ఛీఫ్‌విప్ మృతి

కటక్, ఆగస్టు 7

ఒరిస్సా అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీ ఛీఫ్ విప్ శ్రీ మదనమోహన పట్నాయక్ విన్న ఉదయము స్థానిక మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చనిపోయారు. ఆయన వయస్సు 62.

ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్, ఒరిస్సా మంత్రివర్గ సభ్యులు, ఉత్కళ పి.సి.సి. అధ్యక్షుడు, ఒరిస్సా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గురుచరణ పట్నాయక్ వి.ఎస్.పి. ప్రముఖుడు శ్రీ బంకాబిహారీదాస్‌లు అంత్యక్రియలకు హాజరయ్యారు.

— —

ఉభయ శాసనసభల నేషనల్ డెమోక్రాట్ పార్టీ కార్యవర్గం

హైదరాబాదు, ఆగస్టు 7

రాష్ట్ర ఉభయశాసన సభలలోని నేషనల్ డెమోక్రాట్‌వర్గానికిచెందిన సభ్యులు యీనెల 4న సమావేశమై పార్టీ కార్యవర్గానికి యీ క్రిందివారిని యెన్నుకొన్నారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం.ఎల్.సి; శ్రీ అళావూర్ రహమాన్ ఎం.ఎల్.సి; కార్యదర్శి శ్రీ టి. కె. ఆర్. శర్మ ఎం.ఎల్.ఏ. శ్రీయుతులు తెన్నేటివిశ్వనాథం, యం. రామగోపాల్ రెడ్డి అసెంబ్లీలో పార్టీ నాయకుడుగాను ఉపనాయకుడుగాను వ్యవహరిస్తారు. శ్రీ టి. కె. ఆర్. శర్మ అసెంబ్లీలో పార్టీ విప్‌గా వుంటారు. శాసనమండలిలో పార్టీ నాయకుడుగాను ఉపనాయకుడుగాను శ్రీయుతులు డి. వి. సుబ్బారావు, వి. వి. రాఘవాచారి వుంటారు. నేషనల్ డెమోక్రాట్ పార్టీకిచెందిన వారు అసెంబ్లీలో 9 మంది, కౌన్సిల్ లో 5 గురు వున్నారు. ఉభయ శాసన సభలలో వున్న యిండిపెండెంట్ సభ్యులందరికి యిందుచేరవలసిందని పార్టీ తరపున విజ్ఞప్తి చేయబడినది.

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్కర్ల యూనియన్ అధ్యక్షుడుగా వరసగా ఐదోసారి ఎన్నికైన రాష్ట్ర ఐ. ఎన్. టి.యు.సి. ప్రముఖుడు శ్రీ ఎస్. ఎం. రామస్వామి. ఈతని ఎన్నికను గురించి హైకోర్టులో పెట్టుకొన్న పిటిషన్‌పై జారీఅయిన స్టే ఆర్డరు 6 వ తేదీన తొలగించబడింది.

దేశంలో మిడుతల దండ్ల ప్రమాదం

లోకసభలో స్టేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

భారతదేశంలో మిడుతలదండ్ల ప్రమాద నిరోధానికి తీసుకోదగిన చర్యలను గురించి పరిశీలించేందుకు ఆగస్టు 18 న రాష్ట్రాల సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది.

నేడీ విషయాన్ని లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్ తెలిపారు.

మిడుతలదండ్లు పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలకు చేరాయట. ఈ రాష్ట్రాలలో మిడుతలవల్ల పంటలకు జరిగిన నష్టం కొద్దిపాటిదేనని డా॥ రాంసుభాగ్ సింగ్ తెలిపారు. ఈ మిడుతలు ఒకచోట ఉండడంలేదనీ అవి ఒక్కచోటనే విసిని గ్రుడ్లుపెడితే తప్ప నష్టం ఎక్కువ కలగదనీ ఆయన అన్నారు.

ఆగస్టు 18 న జరిగే రాష్ట్రాల సమావేశంలో ఈ మిడుతలదండ్ల ప్రమాద నిరోధ చర్యల్ని గురించి రాష్ట్రాలకు ఇవ్వవలసిన సహాయాన్ని గురించి చర్చిస్తారని తెలుపవలసింది.

ఆహార వ్యవసాయ సంస్థకు చెందిన మిడుతలదండ్ల నిరోధక వ్యవహారాల నిపుణుల బృందం ఒకటి యీ వేళలో ఇండియాకు రాగలదని తెలియజేయబడింది కూడా. ఈ బృందం సహాయంతో ఇండియా-పాకిస్తాన్ సరిహద్దుల్లో మిడుతలదండ్ల నిరోధక చర్యలు గైకొనబడగలవట.

ఈ మిడుతలదండ్ల ప్రమాదం మొత్తం పరిస్థితి సమీక్షించేందుకు ఆగస్టు 8 వ వారంలో ఇండియా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ దేశాల సమావేశంకూడా జరుపబడగలదని డా॥ రాంసుభాగ్ సింగ్ చెప్పారు.

ఈ యేడాది మిడుతలదండ్ల ప్రమాదం ఉన్నదని ముందుగానే హెచ్చరికలు చేయబడ్డాయనీ దాన్ని ఎదుర్కొనేందుకు యంత్రాలు, మందులు సిద్ధంగా ఉంచుకోబడ్డాయనీ కూడా ఆయన తెలియజేశారు.

బ్రిటన్‌లో భారతీయుల స్థిరనివాసం

10 60 మంది వెళ్ళారట

న్యూఢిల్లీ, ఆగస్టు 7

బ్రిటన్‌లో స్థిరనివాసానికి భారతదేశం నుంచి 1961 మొదటి ఆరునెలలలో వెళ్ళిన వారికంటె రెండింతల మంది ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల్లో వెళ్లారు. శ్రీ లంక నుంచి బ్రిటన్‌లో స్థిరనివాసానికి వెళ్ళినవారి సంఖ్య ఆరురెట్లు పెరిగినది. 1962 జనవరి మొదటి తేదీనుంచి జూన్ 30 వ తేదీవరకూ బ్రిటన్‌లో స్థిరనివాసానికి 19,050 మంది భారతీయులు వెళ్లారని శాసనసభలో బ్రిటిష్ దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హెన్రీ బ్రూక్ చెప్పాడు.

...—

మద్రాసు యూనివర్సిటీ స్నాతకోత్సవం

మద్రాసు, ఆగస్టు 7

మద్రాసు యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు స్నాతకోపన్యాస మిస్తారు. ఈ సమావేశం సెప్టెంబరు 18 న జరుగుతుంది.

విద్యార్థుల్లో నిర్మాణ కృషిపట్ల శ్రద్ధాసక్తుల్ని

త్వరలో భారత్ సేవక సమాజ్ యూనివర్సిటీ యూనిట్ ఏర్పాటు

(మా విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 7

భారత్ సేవక్ సమాజ్ తెలంగాణ శాఖవారు భారత్ సేవక్ సమాజ్ విశ్వవిద్యాలయ యూనిట్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల నిమిత్తం త్వరలో నెలకొల్పనున్నారని రాష్ట్ర మాజీమంత్రి సమాజ్ కన్వీనర్ శ్రీ మందుముల నరసింగరావు నిన్న యిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. యూనివర్సిటీ ఆవరణలో యూనిట్ నెలకొల్పుటకు సమాజ్ చేసిన ప్రతిపాదనను "ఉస్మానియా" యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అంగీకరించారని ఈ సందర్భములో జరిగిన యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సమావేశంలో యూనిట్ ప్రారంభించుటకు అవసరమయ్యే కార్యక్రమం రూపొందించబడిందనీ అది అమలుపర్చబడుతుందనీ తయారుటకు యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ అధ్యక్షులుగా పంటారనీ ఒక విద్యార్థి ఉపాధ్యక్షుని బాధ్యతలు సర్వసాధారణమైనవి కార్యదర్శిగా కూడ మరొకవిద్యార్థి కోశాధికారిగా ఒకలెక్చరర్ ఉంటారనీ ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనుటకై కృషి చేయ ప్రోత్సహించుటయే యూనిట్ లక్ష్యమనీ యీ మాదిరియూనిట్లు తదితర విద్యాసంస్థల్లో కూడా త్వరలో ఏర్పాటు చేయబడతాయనీ శ్రీ నరసింగరావు తెలియచేశారు. గ్రామీణ అభ్యుదయ కృషి, మానవశక్తి వినియోగ కార్యక్రమాలలో భారత సేవకసమాజ్ కృషి చేస్తుందనీ, వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత నీటి వనరులు కల్పించటం, పాఠశాలల భవనాలు నిర్మించటం, నూతులు త్రవ్వడం మొదలైన పనులు నిర్వహించబడతాయనీ ఆయన వివరిస్తూ గత 10 సంవత్సరాలలో సమాజ్ తెలంగాణశాఖ ప్రజా సహకారంతో [illegible] కృషిని అమలు పరిచింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద రూ. 20 లక్షలు విలువ చేయు యిరిగేషన్ కాలువ త్రవ్వకం పనులకార్యక్రమాన్ని మంజీరా, కడెం ప్రాజెక్టులక్రింద రూ. 2 లక్షలు విలువ చేయు కార్యక్రమాన్ని యీ ప్రాంతపు సమాజ్ శాఖ నిర్వహించిందనీ ఈ నెలలోనే సమాజ్ (సంస్థాపన) దినోత్సవం జరుపబడుతుందనీ కూడా శ్రీ నరసింగరావు చెప్పారు. రాష్ట్రములో సమాజ్‌కు చెందిన 8 ప్రాంతీయ శాఖలున్నాయనీ అవి తెలంగాణ ఆంధ్ర రాయలసీమ జిల్లాలలో నెలకొల్పబడ్డాయనీ యీ మూడు శాఖలను విలీనీకరణ మొనర్చి ఒకే రాష్ట్ర శాఖగా త్వరలో రూపొందించటంకూడా జరుగుతుందనీ ఆయన ప్రకటించారు.

రాత్రి శరణాలయం

నేపథ్యమెట్టపై రాత్రులందు తలదాచుకొనే వారి కొరకు ఒక ఆశ్రయాన్ని భారత సేవక్ సమాజ్ తెలంగాణశాఖ ఆగస్టు 15నుండి చార్మినార్ చౌక్ వద్ద ఏర్పాటు చేయనున్నదని కూడా శ్రీ నరసింగరావుచెప్పారు. ఈ ఆశ్రయంలో ఒక వంద మందికి వసతి కల్పించబడుతుందనీ ఇందులో ఖైదులకు శాకాహారమే మాత్రమే ప్రవేశం ఉంటుందనీ చలికాలంలో వారికి వారజంపఖానాలు, కంబళ్ళు యివ్వబడతాయనీ ఆశ్రయంలో రేడియో కూడ అమర్చబడుతుందని శ్రీ మందుముల నరసింగరావు తెలిపారు.

స్వంత భవనం

భారత్ సేవక్ సమాజ్ కార్యాలయము త్వరలో దోమల్‌గూడాలోని స్వంత భవనాలలోకి తరలించబడుతుందనీ, దోమల్‌గూడాలోని 216 చ॥ గజాల స్థలంలో యీభవనం రూ. 85 వేలు అంచనా ఖర్చుతో నిర్మించబడిందని ఆయన పేర్కొన్నారు.

సమాజ్ దినోత్సవ సందర్భంలో యీ నెల13న జరిగే కార్యక్రమాలలో ప్రభాతఫేరీలు, మురికివాడల పారిశుద్ధ్యం, రహీంపూరాలోని పాఠశాల భవన శంకుస్థాపన మొదలైనవి చేరివున్నాయనీ సమాజ్ మాజీ కన్వీనర్ శ్రీ యం. నరసింగరావు ఎం.ఎల్.సి. చెప్పారు.

సమాజ్ జనవరి నిధికి ఉదారంగా విరాళాలు యివ్వవలసిందని ప్రజలకు సమాజ్ మూడు ప్రాంతీయ శాఖల కన్వీనర్లు శ్రీయుతులు రాజా ఎస్. వి. జగన్నాథరావు, కల్లూరి సుబ్బారావు, కాశాని వెంకటరత్నం, సమాజ్ మాజీ కన్వీనర్ శ్రీ యం. నరసింగరావు ప్రభృతులు సంయుక్తంగా ఒక విజ్ఞప్తి చేశారు.

"మోక్షసాధన దీక్షకు ఆత్మహత్యాప్రయత్నానికి వ్యత్



హైదరాబాదు-ఎ

ఆగస్టు 9 గురువారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయభారతి, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30సంగీత పరిచయ కార్యక్రమము, 8-45ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము దంతవీధి సినీగీతి, 1-00 ప్రేమల కార్యక్రమము (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత: ఎమ్. లక్ష్మీనరసింహాచారి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పరిధి, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి పరిధి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తాకథనము, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 ప్రజాకార్యోత్సవం-పాలములో ప్రసంగము జి. సత్యనారాయణ, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 సైనాబేగం: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము శాంతి కావేరి నాటిక, 10-30 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ పరిధి. 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ పరిధి, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ పరిధి, 12-10 ఎన్. ఎన్. శ్రీనివాసరావు, 12-30 హైదరాబాద్ ఎ పరిధి, 1-00 తె. అంజనేయులు: వీణ, 1-30 హైదరాబాద్ ఎ పరిధి, 2-00 తె. అంజనేయులు: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ పరిధి, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ పరిధి, 9-00 అం-వా, 9-15 లలిత్ సంగీత్: ఎ. వి. పాణి, 9-30 హైదరాబాద్ ఎ పరిధి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించుటానికి ఇచ్చును, ఉత్సాహాన్నికలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్నగుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 9 గం॥ నుంచి 1 వరకు
సా॥ 5 గం॥ నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
హాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.

పశ్చిమజర్మనీనుండి 20కోట్ల సహాయం

ఈనెల 2వ వారంలో ఒప్పందంపై సంతకాలు: మూడో ప్రణాళిక కోసం 200 కోట్ల దాకా ఇవ్వ సంకల్పం

బాన్, ఆగస్టు 7

భారత దేశానికి దాదాపు 50 కోట్ల రూపాయల పరపతి సహాయం సమకూర్చడానికి ఉద్దేశిస్తూ ఇండియా, పశ్చిమజర్మనీల మధ్య మొన్న ఆదివారంనాడు ఒడంబడికకు ప్రాతిపదికకయారు చేయబడింది.

ఈ ఆర్థిక సహాయమా ఒడంబడికపై ఢిల్లీలో ఆగస్టు 25 వారములో సంతకాలు జరుగుతాయి. ప్రస్తుతం అమలు జరుగుతున్న భారత తృతీయ పంచవర్ష ప్రణాళిక రెండో సంవత్సరము అవసరాల నిమిత్తము యీ సహాయం ఉద్దేశించబడింది.

ఈ మూడో ప్రణాళిక నిమిత్తము పశ్చిమ జర్మనీ మొత్తము 200 కోట్ల రూపాయలు సహాయము అందజేయదలుస్తున్నది.

అల్లాదుర్గం పాఠశాల విద్యార్థి సంఘం

అల్లాదుర్గం, ఆగస్టు 7

అల్లాదుర్గం పాఠశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలు జులైలో 28వ తేదీనాడు జరిగినవి. ప్రార్థనానంతరము "రహస్య బ్యాలెట్" పద్ధతి ప్రకారం ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమమునకు హెడ్మాస్టర్ (ప్ర.ఉ.) ఎన్నికలు జరిపించారు. ఆ ఎన్నికలలో తె. మాణిక్ రెడ్డిఅధ్యక్షులుగా ఎక్కువ మెజార్టీతో గెలుపొందిరి. జి.సత్యయ్య విద్యార్థి కార్యదర్శిగా ఎన్నికయినారు. పి. షేక్ మాసేన్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయినారు.

స్వాతంత్ర్యం పొందిన జమైకా

లండన్, ఆగస్టు 7

వెస్టిండీస్‌లోని జమైకాకు ఆగస్టు 6వ తేదీన స్వాతంత్ర్యం లభించింది. దీంతో కామన్ వెల్తులో సభ్యత్వము గల స్వతంత్ర దేశాలలో 14 వది అయింది. వచ్చే 10 వారాలలో స్వాతంత్ర్యం పొందే 8 దేశాలలో కామన్ వెల్తులో చేరిన మొదటి దేశం ఇదే. ట్రినిడాడ్ టొబాగోలు ఆగస్టు 31వ తేదీనా, ఉగాండా అక్టోబరు 9వ తేదీనా కామన్వెల్తులో చేరుతవి.

జమైకా జనాభా 15,00,000 - ఆఫ్రికన్, ఈస్టిండియన్, చైనా, బ్రిటిష్ జాతుల సంతతి వారున్నారు. రాణి ప్రతినిధిగా మార్గరెట్ రాకుమారి ఆగస్టు 8న జమైకాకు వెళ్ళి అక్కడ స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొన్నది.

కొత్తరాజ్యం అవతరణకు సంబంధించిన అధికార పత్రములను జమైకా ప్రధాన మంత్రికి మార్గరెట్ రాకుమారి ఇచ్చారు. పార్లమెంట్ మొదటి సమావేశమును ప్రధానమంత్రి సర్ అలెగ్జాండర్ బస్టమాంటే నేడు ప్రారంభిస్తున్నారు.

జమైకా చరిత్రను-చెక్కెర అరటి పరిశ్రమలు సృష్టించినవని వీటూంటాము. రెండవ ప్రపంచయుద్ధం తరువాత చాలా అర్థికాభ్యున్నతిని సాధించినది జమైకా.

త్రిందటి సెప్టెంబరులో జమైకాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగినది వెస్టిండీస్ సమాఖ్యనుంచి విడిపోవడానికి అనుకూలముగా వోట్లు వేశారు

ట్రినిడాడ్- టొబాగో కామన్ వెల్తులో 15 వ రాజ్యం అవుతుంది. పూర్వపు సమాఖ్యలోని మిగతా రాజ్యాలు బార్బడాస్, విండ్వర్డు ఐలండ్లలోని 7 దీవులూ బార్బడాస్ రాజధానిగా చిన్న సమాఖ్యను రూపొందించుకుచేందుకు యత్నించుతున్నవి.

బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షత

అబ్దుల్ ఖయ్యూం అన్సారీ రాజీనామా

పాట్నా, ఆగస్టు 7

బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి అబ్దుల్ ఖయ్యూం అన్సారీ రాజీనామా చేశారు.

కాంగ్రెసు కార్యవర్గం ఆదేశాను సారం అన్సారీ రాజీనామా చేశాడట. పి.సి.సి. అధ్యక్షుడు ప్రదేశ్ మంత్రి వర్గ సభ్యుడుగా ఉండరాదన్న నిర్ణయానుసారం యీ రాజీనామా జరిగింది. పండిత బినోదానంద ఝా మంత్రివర్గంలో అబ్దుల్ ఖయ్యూం అన్సారీ గత మార్చిలో మంత్రిగా చేరారు.

కొత్త అధ్యక్షుని ఎన్నుకొనేందుకు బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసే తేదీ నిర్ణయానికి గాను ప్రదేశ్ కార్యవర్గము రాంచీలో ఆగస్టు 21న సమావేశమవుతున్నది.

ఫార్మోజాలో తుఫానువల్ల 87 మరణాలు

తైపే, ఆగస్టు 7

నిన్న ఫార్మోజా దీవికి తగిలిన తుఫానుతాకిడి కారణముగా జరిగిన మరణాల సంఖ్య 87 కు పెరిగింది. గాయపడినవారు 1500 మంది వరకూ ఉన్నారు. 6 వేల ఇళ్ళు ధ్వంసమయ్యాయి.

కోహిరు ఉన్నతోన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు

కోహిర్, ఆగస్టు 7

స్థానిక ఉన్నతోన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు శ్రీ ఎల్. నరసింహం వర్యవేక్షణలో యీవెలసిన జరిగి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకొనబడినది:

అధ్యక్షులుకుమార్ కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్ యుసుఫ్ అలీ, సాంస్కృతిక శాఖా కార్యదర్శి కుమార్ ప్రదళరధరెడ్డి, క్రీడారంగ శాఖా కార్యదర్శి కుమార్ ఎం. మనోహర్, ఆర్థిక శాఖా కార్యదర్శి కుమార్ జైలాన్ సాధ్.

ప్రతి తరగతినుండియు ఒక్కొక్క ప్రతినిధి చొప్పున కార్యవర్గ సభ్యులు గూడా ఎన్నుకొనబడిరి.

కర్నూలు డాంవల్ల మునిగిపోయే భారత ప్రాంతాలు

రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

కర్నూలు ఆనకట్ట నిర్మాణం మూలముగా భారతదేశ ప్రాంతాలు మునిగిపోవడం విషయంలో భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి పంపిన అభిప్రాయ పత్రానికి ఏదైనా సమాధానం వచ్చిందా అని శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానంఇస్తూ నిన్న రాజ్యసభలో కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ పాకిస్తాన్ ప్రభుత్వంవద్దనుంచి ఇటీవలనే సమాధానం అందిందనీ, దాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ తెలియచేశారు. అందులో భారతదేశానికి చెందిన భూములేమీ మునిగిపోవని పేర్కొనబడింది. ఈ ఆనకట్ట నిర్మాణం మూలముగా నిర్వాసులు కాగల ప్రజలకు పునరావాస సౌకర్యం కల్పించడానికి ఏమైనా చర్యలు తీసుకోవడం జరిగిందా అన్న మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర మంత్రి అటువంటి చర్యలు తీసుకోవడం జరిగిందనీ పూర్తి వివరాలతో కూడిన దస్త్రాలు చురుగ్గా కొనసాగుతున్నాయనీ తెలియచేశారు.

మందులలో కల్తీ

దేశంలోమందులకల్తీపరిస్థితిపై మేరకు జరుగుతున్నదీ అంచనా వేయడంకష్టం అనీ, అయితే కొన్ని రాష్ట్రాలలో నకిలీ ప్రమాణాలను పాటించకుండా ఉత్పత్తిచేసిన మందులను స్వాధీనపరుచుకోవడం విషయమై ఇటీవల అనేక వార్తలు వచ్చాయని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ రాజ్యసభలో శ్రీ కె. వి. రఘువాహరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంయిస్తూచెప్పారు. తనఖీ ఏర్పాట్లనూ, పరీక్షా సౌకర్యాలనూ, అభివృద్ధిచేసే విషయం పరిశీలనలో వున్నదని వేరస్తులకు శిక్షలను పెంచడానికి శిక్షలకు కనీస పరిమాణం నిర్ణయించడానికి వీలుగా ఒక శాసనం చేసే విషయంకూడా ఆలోచనలో ఉన్నదని ఆమె అన్నారు.

రాష్ట్రాలలో గృహ నిర్మాణ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వ సంస్థలద్వారా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వివిధ గృహ నిర్మాణ పథకాలను చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వ మంత్రుల సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాల మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నిన్న లోకసభలో శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు. ఈ పథకాల క్రింద కేటాయించిన నిధులనూ రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించుకున్నాయనీ, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తృతీయ ప్రణాళికా కాలానికి అదనపు విధులు కోరాయనికూడా ఆయన చెప్పారు.

రోకలితో కొట్టినందుకు 7 యేండ్ల కఠిన శిక్ష

గొల్లగూడెం కేసులో వరంగల్ సెషన్స్ జడ్జిచే

వరంగల్, ఆగస్టు 7

వరంగల్ జిల్లా పెద్దపల్లి శ్రీ జి. మురహరిరావు, పెద్దినేని బుచ్చిరామయ్య అనే బుచ్చిరాములుపై ఐ.పి.సి. 304 సెక్షన్ క్రింద పెట్టిన కేసును విచారించి హానికి 7 యేండ్లు కఠినశిక్ష విధించారు. బుచ్చిరాములుపై అతని భావమరది గొల్లగూడెం కాపురస్తుడు అయిన మర్రి మట్లరామయ్య మృతి సందర్భంలో పైకేసు పెట్టబడినది.

ఈ సంఘటన జరగటానికి రెండు రోజులముందు నిందితుడు అతని భావమరదితో కలసి రామయ్య కుమారుని కారసాలకు హాజరుకావడానికై గొల్లగూడెం వెళ్ళాడని ప్రాసిక్యూషన్‌లో తెలుపబడినది. రామయ్య ప్రవర్తన పట్ల నిందితునికి అనుమానము కలిగిన కారణాన అతనితో మనస్పర్థ లేర్పడ్డాయని ఉభయుల మధ్య జరిగిన తీవ్ర వాగ్వివాదంలో రామయ్య తలపై రోకలితో మోదాడని ప్రాసిక్యూషనులో పేర్కొన బడినది. గాయాలకు గురి అయిన రామయ్యను చికిత్సనిమిత్తం గార్లఆస్పత్రిలో చేర్చిన తర్వాత తగిలిన దెబ్బలవల్ల అతడు మృతి చెందాడు. పోలీసుఅధికారులునిందితునిపై కేసు పెట్టారు.

లఢక్ వ్యవహారాలు

లోకసభలో 19 వ తేదీన చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

లోకసభలో లఢక్ వ్యవహారాన్ని గురించి ఆగస్టు 18 వ తేదీ సోమవారంనాడు చర్చ జరుగుతుంది.

ప్రభుత్వం ఆ రోజున లఢక్ వ్యవహారాలపై ఒక తీర్మానం ప్రతిపాదిస్తుంది. దానిపై చర్చ జరుగగలదు.

త్వరలో రాష్ట్రాల సమావేశం

గుల్జారీ కమీషన్ నివేదికను పరిశీలించిన తర్వాత కేంద్రం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

గుల్జారీ కమీషన్ నివేదికను కేంద్రం పరిశీలించిన అనంతరం కృష్ణా గోదావరినదీజలాలకు సంబంధించిన రాష్ట్రాలసమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు రాజ్యసభలో నేడు ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం ప్రకటించారు.

గుల్జారీ కమీషన్ నివేదికదాదాపు సిద్ధమైందనీ అందులో కొన్ని భాగాలు అప్పుడే ముద్రించడానికి పంపబడ్డాయనీ కూడా ఆయన అన్నారు. ముద్రణ పూర్తిగానే వాటి ప్రతుల్ని రాష్ట్రాలకు అందజేస్తారట.

కృష్ణా గోదావరినదీజలాల వివాద పరిష్కారానికి గుల్జారీ కమీషన్ నివేదిక సత్వర పరిష్కారానికి చారిత్రిమైందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

1961 మే 1న గుల్జారీ కమీషన్ నియమింపబడింది.

రణతలమీద కొట్టి హత్యచేసే హాబీ

కాన్పూరులో నిందితునికి మరణ శిక్ష

కాన్పూర్, ఆగస్టు 7

కాన్పూర్ నగరంలో అనేక ప్రాంతాలలో 1959 నవంబరులో చాదాపు 30 మందిని హత్యచేసిన కాకా లక్ష్మణదాస్ అనువాతనికి జిల్లా సెషన్స్ జడ్జి మరణశిక్ష విధించారు.

ఈ లక్ష్మణదాసు ఎవరినైనా దారి కించుకొని వాళ్ళు నిద్రపోతున్నప్పుడు రణతలమీద సుత్తెతో కొట్టిగాని లేదా బ్లేడువంటి దానితో నరాలుతెగిగాని హత్య చేసేవాడు.

1966 నాటికి దేశంలో బేసిక్ ట్రేనింగ్ స్కూళ్లు 1175 వరకూ పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఇక్కడ 1962 ఆగస్టు 16వ తేదీన జరుగనున్న జాతీయ బేసిక్ విద్యా లోర్డు ప్రథమ సమావేశంలో తృతీయ ప్రణాళికా కాలంలో బేసిక్ విద్యా కార్యక్రమాలఅమలు విషయంచర్చకు వస్తుంది.

ప్రస్తుతం దేశంలో ప్రాథమికపాఠశాలలో బేసిక్ పాఠశాలల సంఖ్య చాలా స్వల్పం. బేసిక్ ట్రయినింగు స్కూళ్ల సంఖ్య 1960-61లో 1002 అని, 1965-66 నాటికి ఇది 1175కి పెరగగలదని అంచనా.

బేసిక్ విద్యా కార్యక్రమాలను త్వరితంగా అమలు జరపడానికిగాను భారత ప్రభుత్వము ఈ సంవత్సరము మార్చిలో 18 మంది సభ్యులతో ఈ బోర్డును ఏర్పాటుచేసింది. కేంద్రవిద్యా మంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీ మాలి ఈ బోర్డుకు అధ్యక్షులు.

ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలల వంటివిగా మార్చడానికి అనుసరించే కార్యక్రమం విషయం కూడా ఈ సమావేశములో పరిశీలనకు వస్తుంది. దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ ఈ కార్యక్రమాన్ని మొట్టమొదట ద్వితీయ ప్రణాళికాకాలమునాటికే పూర్తి చెయ్యాలని తలపెట్టారు. కానిఅనేక ఇబ్బందులమూలముగా రెండవ ప్రణాళికా కాలంలో ఈ కార్యక్రమం అంత చురుగ్గా కొనసాగలేదు. అందువల్ల దీన్ని తృతీయ ప్రణాళికా కాలంలో కొనసాగిస్తారు

ఉన్నత సెకండరీ విద్యతో పాటు బేసిక్ పాఠశాలల స్థానము, పట్టణ ప్రాంతాలలో మంచిబేసిక్ పాఠశాలల స్థాపన వంటి విషయాలు కూడా ఈ సమావేశంలో పరిశీలనకు వస్తాయి.

రాజస్థాన్‌లో మిడుతలదండ్లు

817 గ్రామాల్లో విడిది

జైపూర్, ఆగస్టు 7

రాజస్థాన్‌లో 1817 గ్రామాలు మిడుతలదండ్లవల్ల ఆక్రమింపబడినట్లు ఇక్కడికి వివిధ ప్రదేశాలనుండి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

జైపూర్ జిల్లాలోనే అధికంగా యీ మిడుతలదండ్లు దిగాయనీ 842 గ్రామాలలో అవి గ్రుడ్లుకూడా పెట్టాయనీ తెలిసింది.

స్వామి మాధవానంద

కలకత్తా, ఆగస్టు 7

రామకృష్ణమఠం మరియు సంస్థ అధ్యక్షులుగా స్వామి మాధవానంద ఎన్నికయినారు. ఈ ఎన్నిక శనివారం జరిగింది. గత జూన్ 16 వ తేదీన నిర్యాణంపొందిన స్వామి విశుద్ధానందజీ స్థానే వీరి ఎన్నిక జరిగింది.

అంతర్జాతీయ కాఫీ సమావేశం

న్యూయార్క్ సమావేశం

లక్ష్యాలు

వాషింగ్టన్, ఆగస్టు 7

ప్రస్తుతం న్యూయార్క్‌లో జరుగుతున్న అంతర్జాతీయ కాఫీ సమావేశములో అమెరికా, కాఫీ పంటతో సంబంధంగల మరికొన్ని దేశాలు పాల్గొంటున్నవి. ఆచరణ సాధ్యమైన, వాస్తవికమైన అందరికీ న్యాయమైన దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకొనటానికి ఈ సమావేశం జరుగుతున్నది.

అటువంటి ఒప్పందం జరిగినప్పుడు కాఫీని ఎగుమతిచేసే దేశాల ప్రయోజనాలను, దిగుమతిచేసే దేశాల ప్రయోజనాలను కూడా రక్షించి తీసుకొంటారు. ప్రపంచ మార్కెట్టులోకి వచ్చే కాఫీని క్రమబద్ధం చేయటంలో ఎగుమతిదారు దేశాలు, ఉత్పత్తికంట్రోలు, రవాణావంటి కార్యకలాపాలను వహిస్తారనీ. దిగుమతి చాదు దేశాలు దేశీయ వ్యాపార నిర్బంధాలతో ప్రపంచ కాఫీ వినిమయాన్ని విపరీతంగా పరిమితపరిచే పనులు జరగకుండా చూడటానికి అంగీకరిస్తారని భావించబడుతున్నది. అమెరికాకు సంబంధించినంతవరకు కాఫీ దిగుమతులను తగ్గించే ఎటువంటి నిర్బంధాలూ విధించరనే తెలుస్తున్నది. ఈ సమావేశం జయప్రదమైతే, ఇటువంటి చిక్కులను ఎదుర్కొనే ఇతర పరుకుల సమస్యలను కూడా ఇదే విధంగా పరిష్కరించుకొనటం సాధ్యం కావచ్చునని నిపుణులు భావిస్తున్నారు.

ఐదుగురిని పొడిచి పారిపోయిన రోగి

కలకత్తా, ఆగస్టు 7

స్థానికాసుపత్రిలోని ఒక రోగి మతిలించిన పరిస్థితిలో ఇద్దరు డాక్టర్లతో పాటు ఐదుగురిని కత్తితో పొడిచాడు.

ఆ రోగి పుట్టుకురుపు వ్యాధి చికిత్సకయి ఆసుపత్రిలో మొన్న రాత్రి చేర్పబడ్డాడు. నిన్న ఉదయం డాక్టరువచ్చి ఆతనిని పరిశీలిస్తుండగా ప్రక్కనుండి దాచుకున్న కత్తిలాగి ఆ డాక్టరును పొడిచాడట. ప్రక్కనే ఉన్న నర్సును కూడా గాయపరిచాడు.

విమ్మట రోగి మంచం మీద నుండి లేచి ఆ వార్డులో నే మరోగదిలో ప్రవేశించి ఒక విజిటింగ్ సర్జన్‌ను, ఒక మెడికల్ రిప్రజెంటేటివ్‌ను కూడా పొడిచాడు. తర్వాత ఆసుపత్రి నుండి బయలుదేరి పారిపోతుంటే అడ్డుపడిన మరో వ్యక్తి కూడా ఆ రోగి పొడిచాడు.

లండన్ అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

భావే, జయప్రకాశ్ పాల్గొనరట

లండన్, ఆగస్టు 7

సెప్టెంబరు 8న లండన్‌లో వైమానికశాఖ కార్యాలయం ముందు జరిగే అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలో ఇండియా పాల్గొనే అవకాశం లేదని తెలుస్తున్నది.

ఈ ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా ఆచార్య వినోబాభావేకు, జయప్రకాశ్ నారాయణ్‌కు బెర్ట్రాండ్ రసెల్ ఆహ్వానించారు. కాని ఇరువురూ తాము రాజాలమని జవాబు పంపారు.

లోకసభ సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

కీర్తిశేషులైన మౌలానాహఫీజ్ రహమాన్, పురుషోత్తమదాస్ టాండన్, డా॥బి.సి. రాయ్‌ల పట్ల గౌరవ సూచకంగా నిన్న లోకసభ సమావేశములో సభ్యులంతా లేచి నిలబడి ఒక నిమిషం మౌనప్రార్థన చేశారు.

సమితి సభ్యత్వానికి జమైకా దరఖాస్తు

కింగ్స్‌టన్, ఆగస్టు 7

స్వాతంత్ర్యంపొందిన జమైకా నిన్ననే ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వాన్నికోరుతూ దరఖాస్తు పెట్టుకుంది.

వాణిజ్య వాకబాలు

మెసర్స్ కల్వనూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఆగస్టు 7
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100కిలోల గ్రాములు)

పాలకుర్తి బియ్యం	58-00 59-50
గుల్బర్గా	61 00 68-00
నెం. 10 నెంబర్లు	57-00 61-00
దొడ్డుబియ్యం	52-00 54-00
గర్కులు	58-00 56-00
నానకరాంలు	58-00 68-00
బంగారుతీగెలు	63-00 68-50
గొట్టిబియ్యం	46-00 51-00
24 నెంబర్లు	66-00 69-00
ఎస్. కె. కె. బియ్యం	65-00 67-00
కొత్తసాంబర్లు	68-00 80-00
పాతసాంబర్లు	
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	40-00 41-00
దట్టిజొన్నలు	42-00 45-00
తెల్లజొన్నలు	48-00 52-00
నమపు	175-00 180-00
కందులు పెద్దవి	60-00 68-00
కందులు చిన్నవి	54-00 58-00
మినుములు	84-00 90-00
పెసలు	52-00 54-50
పెసలు	44-00 48 50
ఉలవలు	81-00 83-50
శెల్లం	69-00 80-00
మిరపకాయలు	155-00 240-00
చింతపండు	71-00 114-00
పుల్లిగడ్డ	15-00 18-25
తెల్లిగడ్డ	90-00 102-00
తెల్లనువ్వులు	106-00 188-00
ఆముదాలు	68-00 65-50
ధనియాలు	58-00 64-00
కుసుమలు	62-00 68-00
ఇలాతివల్కు-పెద్దది	100-00 105-00
ఇలాతివల్కు- సం॥ 1 &	76-00 85-00
అన్ని గోధుమలు	64-00 72-00
శర్బతి గోధుమలు	51-00 61-00
పత్తిగింజలు	88-00 88-00
కందిపప్పు పెద్దది	80-00 82-00
కందిపప్పుచిన్నది	76-00 78-00
సెనగపప్పు	55-00 68-00
మినుపపప్పు	118-00 120-00
పెసరపప్పు	65-00 68-00
వల్కునూనె 10కిలోలు	18-44 18-50
కల్నిపిండి	25-25 25-50

వెండి, బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెం. 4890
హైదరాబాద్, ఆగస్టు 7

బంగారం	126-00
ఆర్నోక్ ఫిన్	126-25
నవరసు	98-00
వెండి (100)	211-00
చిల్లర	2-19

ప్రకటన

ది. 8-8-1962 సం॥ తేదీన వ్యాకర్ణంశాస్త్రి, అడ్వొకేటు హనుమకొండ ఆఫీసునుంచి వెలువరించిన ప్రకటన

నాకక్షయింట్లయిన గుడిపెల్లి (నల్లా) శాయిరెడ్డి మరియు శంకరరెడ్డి సాక్షి మ॥ మల్యాల శివారు లకుమాపల్లె జాబూకా, హుజూరాబాద్ జిలే కరీంనగరం గార్ల ఆదేశానుసారం ఇందుమూలమున సమస్త జనులకు తెలియ జేయడమేమన.

నాకక్షయింటు గుడిపెల్లి మల్లయ్య అనే నల్లా మల్లయ్య ప్రథమ భార్యా పుత్రులు వారి తండ్రికి రెండవ భార్య వలన లింగారెడ్డియను మరొక కుమారుడు కలిగి యున్నాడు. ఈ విధముగా నాకక్షయింట్లు మరియు వారి తండ్రికి సవతి సోదరుడైన లింగారెడ్డి గార్ల కుటుంబము సమష్టిలో వారి సమష్టి స్వాధీనానుభవములో వుంటూవున్న స్థిరచర రూపకమైన యావదాస్తియు వారి పూర్వార్జితమును అయివున్నది.

నాకక్షయింట్ల తండ్రి తన జీవితాంతము వరకు సమష్టిగా వేయున్నచో తన చిన్న భార్య కుమారునకు భాగము తగ్గిపోవునను దురుద్దేశముతో నాకక్షయింట్లతో విభజించరాదు తలంపున కుటుంబ వివాదములు కల్పించగా వాటి పరిష్కారార్థము మొత్తము కుటుంబ మెంబర్లు, పెద్ద మనుష్యులను కోరుకొని వారి తీర్పును సమ్మతించుటకు నొప్పుకొనియుండిరి. అందుకై పెద్ద మనుష్యులు, మొత్తం కుటుంబస్తులో నాకక్షయింట్లు సగభాగమునకును వారి తండ్రి వాల్గవ వంతుకును సవతిసోదరుడు వాల్గవ వంతుకును అర్హులై యుండగలరని తీర్మానించి ఆ ప్రకారము పంచుకొనుట కాదేశించిరి.

పెద్ద మనుష్యుల తీర్మానము ప్రకారం పంచుకొనుటలో కూడ నాకక్షయింట్ల తండ్రిగారు అనేక చిక్కులు కల్పించుచున్నారు. కావున నాకక్షయింట్లు తమకు కలిగియున్న శాస్త్రీయహక్కు ప్రతిపాదన నిమిత్తం కోర్టులో వ్యాజ్యము వేయనిశ్చయించుకొన్నారు. కాని యీ లోపుగా నాకక్షయింట్ల తండ్రిగారు సమష్టి కుటుంబస్తులైన తండ్రిని బాధ్యత కల్పించకుండుటకును, అన్యాక్రాంతము నేమియు చేయకుండుటకు గాను యీ ప్రకటన వెలువరించనగు చున్నది.

నాకక్షయింట్లు మరియు వారి తండ్రి సవతి సోదరుని సమష్టి స్వాధీనానుభవములో ఉండియున్న పశువంచ లోహాదికమైన చరాస్తిగా యీ క్రింద నదహరింపబడిన స్థిరాస్తియు వుండియున్నది.

సీరియల్ నెం.	ఖుష్కీ సర్వే నెం.	ఎకరాలు	సీరియల్ నెం.	సర్వే నెం.	ఎకరాలు
2207	629 మింబంలే	4/88	2080	601	8/19 గుం.
2408	678	0/08	2850	726	1/08
2798	759	1/87	2880	767	0/16
2880	765	8/09	2744	748	0/01
2819	762	4/13	2876	777	0/07
2849	971	8/00	2909	789	0/11
2596	717	0/10	1089	883	0/06
	718 }	0/20		140 }	0/15
	719 }			141 }	
	తరి—				
96	90	1/18			
1112	862	0/05			
2229	795	0/82			

సదరు వెంకర్లు మౌ॥ మల్యాల శివారులకు పల్లెలో వుండియున్నవి.

ఇవిగాక సమష్టి కుటుంబ స్వాధీనములో వుండియున్న ఇండ్లతప్పిలు

పాత పెంకుటిల్లు హద్దులు
తూర్పు:- బజారు
దక్షిణం:- నల్లా రామిరెడ్డి ఇల్లు
పడమర:- నల్లా పాపయ్య ఇల్లు
ఉత్తరం:- నల్లా లింగారెడ్డి కాళీస్థలం

కొత్త తరిగాల భవంతి హద్దులు
తూర్పు:- చెప్పాల రాజయ్య కొట్టపు స్థలం
దక్షిణం:- నల్లాచంద్రయ్య ఇల్లు
పడమర:- బజారు
ఉత్తరం:- నల్లా నర్సయ్య ఇల్లు

సదరాస్తిని అన్యాక్రాంత పరుచుటకు నాకక్షయింట్ల తండ్రిగారికి గాని, వారి

అంజలీ పిక్చర్స్ వారి

స్వర్ణమంజరి

ఎన్. టి. రామారావు, అంజలిదేవి, కన్నాంబ, నాగయ్య, పెద్దా పెంపుడు కోతి.

నిర్మాత, సంగీతం: ఆదినారాయణరావు — దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

ఆగస్టు 10 విడుదల! — 11 గంటలకు మార్నింగ్ షో తో శుక్ర, శని, ఆదివారాలలో రెండు థియేటర్లలో

సాగర్ — మిస్రా

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

రాజరాజేశ్వరి — రమేశ్

వరంగల్ నిజామాబాద్

—శ్రమియా రిలీజ్—

ఆగస్టు 9 న తేపే గొప్ప విడుదల

ప్రేక్షకులతో పొగుడుకోబడిన చిత్రం.

గోల్ ప్రొడక్షన్స్:

బేజబాన్

తా: అశోక్‌కుమార్, నిరూపరాయ్, డేవిడ్, హెలెన్, షమ్మి, ప్రతిభాల, రంజన్ కదం, బాబులు, నూతన నటుడు అరూప్‌కుమార్.

కథ మరియు స్క్రీన్‌ప్లే: మహేష్ కౌల్ — సంగీతం: చిత్రగుప్త — దర్శకత్వం: రామ్‌కమలాని

ఒకే వ్యాయం:

ఐసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఐసంత్‌లో ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

ఆగస్టు 9, 10, 11, 12 తేదీలు ఐసంత్‌లో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

అలంకార్‌లో 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—భాగ్యనగర్ పిక్చర్స్ లిమిటెడ్ విడుదల.

యాచారంలో కొత్త మాధ్యమిక పాఠశాల

నల్లగొండ, ఆగస్టు 7

యాచారంలో కొత్త మాధ్యమిక పాఠశాలకు పెద్దవూర పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

....

నల్లగొండ జిల్లాలో 1962 లో 102807 వత్తులకు టీకాలు వేయబడ్డాయి. వివిధ రోగాలకై 12826 వత్తులకు చికిత్స జరిగిం .

....

నల్లగొండ జిల్లాకార్డ సాధారణ పాఠశాల విద్యార్థి యూనియన్‌కు యీదిగువవారు ఎన్నికైనారు: వి. కాలరాం అధ్యక్షుడు, మహ్మద్ మౌలానా—ఉపాధ్యక్షుడు, మహ్మద్ ఉస్మాన్ అలీ- కార్యదర్శి, కె. అరవ పల్లసంయుక్త కార్యదర్శి, ఎం. సంతోషు రెడ్డి-జిల్లా కార్యదర్శి.

స్త్రీలకు ముఖ్య ప్రకటన

నౌరంగ్‌లో నేడు సా॥ 8-15 గం. స్త్రీలకు మాత్రమే మ్యాటినీ గలదు

ఎ. వి. ఎమ్స్:

మైచుప్ రహూంగి

తా: మీనాకుమారి, సునిల్ దత్, మాస్టర్ బాబులు, హెలెన్, నానాపాల్‌సీకర్.

ప్రతిరోజు 3 ఆటలు:

ప్యాలెస్- హైదరాబాద్

అజంతా- సికింద్రాబాద్ 3-30, 6-30, 9-30

నౌరంగ్- హైదరాబాద్ 3-15, 6-30, 9-30

నౌరంగ్‌లో యీ చిత్రము 9-8-62 వరకే ప్రదర్శింపబడును.

అన్నపూర్ణ పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య 4.9 శాతం పెంపు

1960 సంవత్సరం నివేదికలో వెల్లడించిన ముఖ్యాంశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

1960వ సంవత్సరంలో భారత దేశంలో నేరాలు కొంచెం తగ్గుముఖం పట్టాయి. 1959వ సంవత్సరంలో రిపోర్టు అయిన కేసుల సంఖ్య 639,826 అయితే, 1960 లో వాటి సంఖ్య 606,167కు తగ్గింది. పిల్లలను లేదా స్త్రీలను ఎత్తుకొని పోయిన నేరాలకు సంబంధించిన కేసులు 1959 లో 6,453, ఇవి 1960లో 6,024కు (6.7 శాతం) తగ్గాయి. మోసం కేసుల సంఖ్య కూడా 9377 నుంచి 9207కు 4.8 శాతం తగ్గాయి. దారి దోపిడీ, ఇండ్లలో చొరబడి దొంగతనాలు చేయడం అల్లరులకు సంబంధించిన కేసులుకూడా పూర్వంకంటె తగ్గాయి

అయితే ఫోర్జరీ కేసులు వంటివి మాత్రం 25 శాతం పెరిగాయి. 1959 లో వీటి సంఖ్య 443 మాత్రమే అయితే 1960లో వీటి సంఖ్య 554కు పెరిగింది. బందిపోటు దొంగతనాలు (5.5 శాతం) 8774 నుంచి 8931కు పెరిగాయి. హత్యలేరాలలో కూడా 1.8 శాతం పెరుగుదల కన్పించింది. 1959లో ఇటువంటి కేసులు 10,712 వస్తే 1960లో వీటి సంఖ్య 10,910కు పెరిగాయి.

భారత దేశంలో నేరాల విషయమై జరిగిన సర్వే క్రింద భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రచురించిన 1960వ సంవత్సరపు నివేదికలో ఈ వివరాలున్నాయి.

గత మూడు సంవత్సరాలలో పగటున లెక్కవేస్తే ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య 4.9 శాతం పెరిగింది.

పరిష్కారం కాని కేసులు

ఈ నివేదికలో అందచేయబడిన సమాచారాన్ని బట్టి 1959వ సంవత్సరం ఆఖరుకు కోర్టులలో పరిష్కారంకాకుండా 1,67,993 కేసులున్నాయి. పోలీసు దర్యాప్తు కాకుండా 60,581 కేసులున్నాయని తెలుస్తున్నది

పెండింగులో ఉన్న, రిజిస్టరైన కేసులలో 647, 854 కేసులు వివిధ కారణాలను పురస్కరించుకొని కొట్టివేయబడ్డాయి. 287,247 కేసులలో చార్జిషీట్లు అందచేయబడ్డాయి.

2421[illegible]8 కేసులలో విచారణపూర్తి అయింది. వీటిలో 157, 877 కేసులలో నిందితులకు శిక్ష పడింది. 84, 229 కేసులలో వారిని విడుదల చేయడం జరిగింది.

చనిపోయిన పోలీసులు

తమ విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తిస్తుండగా 52 మంది పోలీసు ఉద్యోగులు చంపబడ్డారు. 1649మందికి గాయాలు తగిలాయి. వీరిలో 9 మంది పోలీసు ఉద్యోగులు ఉత్తర ప్రదేశులోనూ, 7 గురు మహారాష్ట్రలోనూ, రాజస్థానులో 5గురు, మధ్య ప్రదేశ్ లో 5గురు మైసూరు, గుజరాత్‌లలో చెరి నల్గురు చనిపోయారు.

గాయపడిన వారిలో 337 మంది మహారాష్ట్రకు 249 మంది పశ్చిమ బెంగాల్‌కు, 229 మంది గుజరాత్‌కు 108 మంది ఢిల్లీకి, 100 మంది మద్రాసుకు 99 మంది అస్సాముకు, 79మంది రాజస్థాన్‌కు, 69 మంది ఆంధ్రప్రదేశ్‌కు 67 మంది బిహార్‌కు, 66గురు మణిపూర్, 63 గురు మధ్య ప్రదేశ్‌కు 50 మంది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వారు.

.... —

ఆయుర్వేద చికిత్సా తరగతులకు ఉపసంఘము

విజయవాడ, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యనిర్వాహకవర్గ సమావేశము ఇటీవల శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షతనహించారు. ప్రధానకార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ నివేదిక సమర్పించారు. ఆంధ్ర ఆయుర్వేద బోర్డులో ప్రొవిజనల్ రిజిస్టరుపొందిన "బి" తరగతి వైద్యులకు పరీక్షలు సెప్టెంబరు 29, 30 తేదీలలో బోర్డువారు జరుపనిర్ణయించారని, ఆశాఖకు చెందిన వైద్యులంతా పోగ్రామ్ముగా పాల్గొనవలెనని తీర్మానించారు. మహామండలి సలహాలనుసరించి స్వల్పకాలిక శిక్షణలను శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేదగురుకులమునందు యివ్వబడుచున్నవని. ఈ శిక్షణ, పైపరీక్షల ఉపయోగమునకు రాగలవని పరీక్షార్థులు వినియోగించుకొనవలెనని సూచనలు చేశారు. మరియు బోర్డుపరీక్షలకు సంబంధములేని అనుభవవైద్యులకును రోగవిజ్ఞానము, ఔషధవిజ్ఞానము, చికిత్సాక్రమమును శాస్త్రీయ దృష్టితో ప్రత్యేక తరగతులు ప్రారంభించుట అవసరమని తనిర్వహణ క్రమము పర్యవేక్షణకు 6గురువిద్యావైద్యులతో ఒకఉపసంఘమును శ్రీ ముత్తులుగు విశ్వేశ్వరశాస్త్రి, శ్రీ శిష్టులాసుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వెంపటిశేషేశ్వరశాస్త్రి, తెలోమూర్తుల గురునాథం, ముక్కామల వెంకటశాస్త్రితో నిర్ణయించుకూ తీర్మానించారు.

డా॥ అచంట లక్ష్మీపతి, కెప్టెన్ డి. శ్రీనివాసమూర్తి మరణమునకు విచారించి, దేశీయవైద్యాధినేతలైన వాయకుల ఆత్మశాంతికి ప్రార్థనలు ఘటించి, మహామండలి శాఖా సంస్థలన్నియు స్వర్గీయులైన వాయకుల ఆశయములను పాటించి ఆయుర్వేదీయశక్తిని పెంపొందించుటకు తోడ్పడవలసిందిగా తీర్మానించారు.

మహామండలి శాఖాసంస్థలైనజిల్లా, తాలూకా, మండలుల వార్షికసమావేశములుజరిపి మాతృసభ్యత్వములు చెల్లించిన సభ్యులతో పాలకవర్గములను ఎన్నుకొని, ఆయుర్వేదోన్నతికి క్రమశిక్షణగల కార్యసాధనలకు తోడ్పడ వలసినదని తీర్మానించారు.

సెప్టెంబరులో అవకాశమునసరించి హైదరాబాదులో మహామండలి కార్యనిర్వాహకవర్గ స్థాయి సమితి సమావేశములు జరిపి, తత్సందర్భంలో ఆయుర్వేదోద్యమ భావి కార్యక్రమము నిర్ణయించుటకుపండితులు, విద్వద్వైద్యులయిన నిపుణులప్రత్యేక సమావేశమును జరుపుటకు ప్రధాన కార్యదర్శిగారికి ఆదేశించారు.

మహామండలి నియమావళి, కోర్టు నిర్ణయములు, మహాసభల తీర్మానములను పాటించక, అనవసర వివాదములతో ఆయుర్వేదోద్యమమును చిందరమందర చేయుచున్న కొందరిప్రవర్తనలను సమీక్షించి, నిజమైన ఆయుర్వేదాభివృద్ధిని గోరువారుక్రమశిక్షణతో మహామండలి భావి భాగ్యోదయమునకు తోడ్పడవలసినదని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పాలకవర్గము కాలపరిమితినిపొడిగించి, బోర్డు నిర్వహణకు సత్వర అవకాశములుకలిగించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

మహామండలి నిర్వహణకు సంబంధించిన అనేక తీర్మానములు చేయబడిన తరువాత, వైజ్ఞానిక సభ జరుపబడింది. ఆయుర్వేదమూలసిద్ధాంతములనుగురించి శ్రీశిష్టలా సుబ్రహ్మణ్యశాస్త్రి, రోగ విజ్ఞానము, చికిత్సలనుగురించి శ్రీ మల్లెల శోభనాచలచక్రవర్తి ప్రసంగించారు. శ్రీకవిరాజమోహన్ నూతనముగా సులభశైలిలో ముద్రితములయిన డా॥ పై. సూర్యనారాయణరావు, (ఆధునిక చికిత్సలు, ఆయుర్వేద విజ్ఞానము) డా॥ యం. విశ్వేశ్వరశాస్త్రి, (రోగ విజ్ఞానము-చికిత్స) డా॥ వల్లూరు సుబ్బారావు (కౌమారభృత్యతంత్రము), డాక్టరు అచంట లక్ష్మీపతి (ఆయుర్వేద విజ్ఞాన సర్వస్వము) మొదలయిన రచనలను వివరించి, ఇట్టినూతన రచనలు పఠించి ఆయుర్వేద సాహిత్య ప్రచురణకు తోడ్పడవలసినదని విజ్ఞప్తిచేయుటతో సభముగిసింది.

తాత్కాలిక సిబ్బందికి యింక్రిమెంటు సౌకర్యం

506 జి. ఓ ప్రకారం లభిస్తుందని శాసనమండలిలో రెవెన్యూ మంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 7

1961 ఏప్రిల్ 21 తేదీగల 506 జి. ఓను అనుసరించి 10 (ఏ) రూల్ క్రింద ఉద్యోగాలలో నియమించబడ్డ అభ్యర్థులకు వారి ఉద్యోగాల ప్రొబేషన్ పదవుల రెగ్యులైజేషన్లతో నిమిత్తం లేకుండానే యింక్రిమెంట్లు యివ్వబడ్డాయని ముఖ్యమంత్రికిబదులు రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ గురవారెడ్డి ప్రశ్నకు జవాబు చెప్పారు. రెగ్యులర్ అభ్యర్థుల విషయంలో ఉద్యోగ ప్రొబేషన్ కాలం నిర్ణయించబడ్డ సంవత్సరం పూర్తిఅయి యీ మధ్యకాలంలో చేసిన పని తృప్తిగా వున్నట్లు గుర్తించబడ్డ తర్వాత వారు యింక్రిమెంటు పొందుటకు అనుమతించబడతారని ప్రొబేషన్ కాల పరిమితి 2 యేండ్లు వున్నవారు మొదటి సంవత్సరపు యింక్రిమెంటు తీసుకోడానికి అనుమతించబడతారని వీరికై నిర్ణయించిన ప్రొబేషన్ గడువులోపల తృప్తికరముగా విధులను నిర్వహించినట్లు గుర్తించబడ్డమీదట 2వ యింక్రిమెంటు పొందడానికి అనుమతించటం జరుగుతుందని ఆయన వివరించారు. జనరల్ రూల్ 10 క్రింద నియమించబడ్డ వారికి ప్రొబేషన్ అవసరంలేదని వారి సమయంలోనయినా పదవుల నుంచి తొలగించబడవచ్చునని రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలియజేశారు. నిర్ణీత గడువులోపల తృప్తికరముగా ఉద్యోగ విధులను నిర్వహించిన తర్వాత వారు యింక్రిమెంట్లు తీసుకోడానికి అనుమతించబడతారని జనరల్ ఏ రూల్ క్రింద నియమించబడే వారికి కూడా తృప్తికరముగా పనిచేసినట్లు ఒక సర్టిఫికెట్ వుండటము అవసరమని తద్వారా వార్షిక యింక్రిమెంట్లు పొందటానికి వీలుకలుగుతుందని ఆయన చెప్పారు.

కార్య నిర్వాహకవర్గ స్థాయి సమితి సమావేశములు జరిపి, తత్సందర్భంలో ఆయుర్వేదోద్యమ భావి కార్యక్రమము నిర్ణయించుటకుపండితులు, విద్వద్వైద్యులయిన నిపుణులప్రత్యేక సమావేశమును జరుపుటకు ప్రధాన కార్యదర్శిగారికి ఆదేశించారు.

మహామండలి నియమావళి, కోర్టు నిర్ణయములు, మహాసభల తీర్మానములను పాటించక, అనవసర వివాదములతో ఆయుర్వేదోద్యమమును చిందరమందర చేయుచున్న కొందరిప్రవర్తనలను సమీక్షించి, నిజమైన ఆయుర్వేదాభివృద్ధిని గోరువారుక్రమశిక్షణతో మహామండలి భావి భాగ్యోదయమునకు తోడ్పడవలసినదని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పాలకవర్గము కాలపరిమితినిపొడిగించి, బోర్డు నిర్వహణకు సత్వర అవకాశములుకలిగించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

మహామండలి నిర్వహణకు సంబంధించిన అనేక తీర్మానములు చేయబడిన తరువాత, వైజ్ఞానిక సభ జరుపబడింది. ఆయుర్వేదమూలసిద్ధాంతములనుగురించి శ్రీశిష్టలా సుబ్రహ్మణ్యశాస్త్రి, రోగ విజ్ఞానము, చికిత్సలనుగురించి శ్రీ మల్లెల శోభనాచలచక్రవర్తి ప్రసంగించారు. శ్రీకవిరాజమోహన్ నూతనముగా సులభశైలిలో ముద్రితములయిన డా॥ పై. సూర్యనారాయణరావు, (ఆధునిక చికిత్సలు, ఆయుర్వేద విజ్ఞానము) డా॥ యం. విశ్వేశ్వరశాస్త్రి, (రోగ విజ్ఞానము-చికిత్స) డా॥ వల్లూరు సుబ్బారావు (కౌమారభృత్యతంత్రము), డాక్టరు అచంట లక్ష్మీపతి (ఆయుర్వేద విజ్ఞాన సర్వస్వము) మొదలయిన రచనలను వివరించి, ఇట్టినూతన రచనలు పఠించి ఆయుర్వేద సాహిత్య ప్రచురణకు తోడ్పడవలసినదని విజ్ఞప్తిచేయుటతో సభముగిసింది.

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ సంకలన విభాగం

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్‌లోని సంకలనవిభాగపు సిబ్బంది బిలిరీలు అకౌంట్సుశాఖ డైరెక్టర్ అజమాయిషీలో యిప్పుడు పనిచేస్తున్నదని కేంద్ర రాష్ట్ర ఆర్థికశాఖ కంట్రోల్ లో వుండేదని ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఇంటర్ సీనియారిటీ ఆధ్యక్షుడు రూల్స్ ప్రకారం బ్యాంకు సంకలన విభాగం సిబ్బంది గల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన చెప్పారు.

టెండర్ నోటీస్

కూరలు, పండ్లు, కోళ్ళు, గుడ్లు, చేప, మటన్ మొదలుగా వాటి పారిశ్రమలు, పాలు, బట్టర్, క్రీమ్ మొదలగువవి వస్తు యిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. వెలకు తగు యోగించబడు మొత్తపువివరములను కార్యదర్శి కార్యాలయమునుండి పొందవచ్చును. టెండర్లు అంగీకరించే ఆఖరు తేది 31-8-62. టెండర్లు సీల్డుకవరులోవుంచి కార్యదర్శి, సికింద్రాబాద్ క్లబ్ అడ్రసుకు పంపవలెను.

కార్యదర్శి
సికింద్రాబాద్ క్లబ్.

4 రోజుల గొప్ప వేలం అమ్మకము

సేకరించు వారు తప్పక దర్శించండి

కీర్తిశేషులయిన సాలార్ జంగ్ బహదూర్‌గారికి సేకరించబడియున్నట్టి విలువైన వస్తువులను కీ॥శే॥వాల్ పాపాల్ బిబీప్యాలెస్, దివాన్ దేవ్ డీలో శుక్రవారం (10-8-1962) నుండి సోమవారం (13-8-1962) వరకు గొప్ప వేలం అమ్మకము జరుగును.

నేడు మరియు రేపు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్

వనితా మహావిద్యాలయ

(ఉస్మానియా విశ్వవిద్యాలయములో చేర్చుకొనబడినది)

పూర్వపు

యు. డబ్ల్యు. సి. ఏ కాలేజ్ ఫర్ వుమన్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాదు.

18-8-1962 వరకు ప్రవేశములు గలవు.

శిక్షణనిచ్చుకోర్సులు:—

ప్రీ యూనیవర్సిటీ కోర్సు

ప్రాంతీయ భాషలు : తెలుగు- హిందీ

ఉర్దూ- అరబిక్.

సైన్స్ ఆప్షనల్ : (1) పిజికల్ సైన్సెస్
(2) బయాలజికల్ సైన్సెస్

హ్యూమానిటీస్ ఆప్షనల్స్ : (1) హిస్టరీ-ఉర్దూ
(2) హిస్టరీ- తెలుగు
(3) హిస్టరీ- హిందీ.
(4) హిస్టరీ- సివిక్స్
(5) హిస్టరీ- సోషియాలజీ
(6) హిస్టరీ- ఎకనమిక్స్
(7) సివిక్స్- ఎకనమిక్స్
(8) ఉర్దూ- అరబిక్.

ప్రిన్సిపాల్.

నేటినుండి

రజతోత్సవము జరుపుకొన్న మహత్తర చిత్రము

సారథీ వారి:

రోజులు మారాయి

సరికొత్త ప్రింటు (తెలుగు)

ఈ పారితపక చూడండి.

మీ అభిమానతారా: "సహోదరహామాన్" ను చూడండి.

తారాగణం: బాగేశ్వరరావు, జానకి, రేలంగి, రమణారెడ్డి మరియు పి. ఎస్. ఆర్.

దర్శకత్వం: తాపీ చాణక్య.

రేపటి నుండి:

రాజేశ్వర్ సికింద్రాబాద్ — దీపక్ మహల్ హైదరాబాద్

ఆటలు: 6.00 మరియు 9-30. —నవయుగ విడుదల.

10-8-62 శుక్రవారం మ॥ 12-0 గం॥ కు విడుదల

ఈ సంవత్సరమునకు ఇంపైన సంగీతమయ చిత్రం:

జాయ్‌ముఖర్జీ & సాధన నటించిన

ఫిల్మాలియాస్

ఏక్ ముసాఫిర్ ఏక్ హసీన

తా: ధుమల్, రాజేంద్రనాథ్, మాతనినటి మీనాకుమారి.

దర్శకత్వం: ఖోస్లా — సంగీతం: ఓ. పి. నయ్యర్

నౌరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

నిరాశచెందక మీ సీట్లను వెంటనే బుక్ చేసుకోండి.

ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్. —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

మోహన్ సేగల్ సమర్పించు చిత్రం

మాలాసిన్హ
బాలరాజ్ సహని
ధర్మేంద్ర

ఆగస్టు 15 మ॥ 12-30 కు విడుదల

కిరన్ ప్రొడక్షన్స్

అన్‌పఢ్

★

సంగీతం: మదన్ మోహన్

నిర్మాత: రాజేంద్ర భటియ

★

లిబర్టీ హైదరాబాద్

ప్రకాష్ మంగల్‌హాట్

విజయ లాతూర్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press (A. P.)